KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
## కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు
గురువారం 16 ఏప్రిల్ 2026 పేజీలు : 16



# తరలిపోతున్న సహజ వాయువులు

- ముమ్మిడివరం నియోజకవర్గం లో గాడిమొగ లో గ్యాస్ నిక్షేపాలు
- అడ్డగోలుగా దోచుకుంటున్న 'రిలయన్స్
- రాష్ట్ర అవసరాలకు ఉపయోగం లేదు
- ప్రాఫిట్ గ్యాస్లోనూ రిక్తహస్తం

**ఐ. పోలవరం (మనసులో మాట ) ఏప్రిల్ 15..** కృష్ణా-గోదావరి (కెజి) బేసిన్లోని చమురు, సహజ వాయువులను రిలయన్స్ సంస్థ అడ్డగోలుగా దోచుకుంటోంది.ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలం లో గాడిమొగ గ్రామం లో ఈ సహజ వాయువు నిక్షేపాలు ఉన్నాయి.

రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటా రావడం లేదు. దీంతో, గ్యాస్ కొరత ఏర్పడుతోంది. ఇరాన్ అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధంతో ఈ సమస్య మరింత తీవ్రమైంది. ప్రాఫిట్ గ్యాస్లోనూ రిక్తహస్తం చూపుతోంది. దీంతో, కెజి బేసిన్లో వెలికితీస్తోన్న గ్యాస్లో కనీసం 50 శాతం మన రాష్ట్రానికి కేటాయించాలనే డిమాండ్ ఊపందుకుంటోంది. దేశంలోనే అత్యధిక ఆయిల్, గ్యాస్ ఉత్పత్తికి ఆవాసంగా కెజి బేసిన్ ఉంది. లక్షల కోట్ల రూపాయల విలువైన పెట్రో ఉత్పత్తులను ఇక్కడ వెలికి తీస్తోన్నా, రాష్ట్రానికి మాత్రం ఫలితం దక్కడం లేదు. ప్రజలకు దక్కాల్సిన సహజవనరులు కేంద్ర, రాష్ట్ర పాలకుల వైఖరితో రిలయన్స్ వంటి ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల పరమవుతోంది. గ్యాస్ ఉత్పత్తి ఇక్కడే జరుగుతున్నా వెయ్యి రూపాయలు వంట గ్యాస్ కొనుక్కోవాల్సి వస్తోంది. ప్రాఫిట్ గ్యాస్లోనూ న్యాయబద్ధంగా రాష్ట్రానికి దక్కాల్సిన వాటా రావడం లేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న 'పెట్రో' కష్టాలకు ఇదే పునాది. ఈ నేపథ్యంలో న్యాయబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన గ్యాస్ వాటాపై సిపిఎం సహా ప్రజా సంఘాలు పోరాటానికి సిద్ధమవుతున్నాయి.

**విలువైన సంపద రాష్ట్రం సొంతం:**

కెజి బేసిన్లో సుమారు 698 మిలియన్ మెట్రిక్ టన్నుల చమురు, దానికి సమానమైన గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయి. ఇక్కడ ముడి చమురు ఉత్పత్తి రోజుకు సుమారు 19,190 బ్యారెళ్లు. సహజ వాయువు ఉత్పత్తి రోజుకు 9.8 ఎంఎంఎస్సిఎండి. ప్రపంచంలోనే అతి పెద్ద గ్యాస్ నిక్షేపాలున్న డి6 బ్లాక్ కెజి బేసిన్లోనే ఉంది. కాకినాడ సమీపంలోని ముమ్మిడివరం నియోజకవర్గం లో గాడిమొగ సముద్ర ప్రాంతంలో 7,645 కిలోమీటర్ల పరిధిలో ఈ బ్లాక్ విస్తరించి ఉంది. ఈ బ్లాక్లో రిలయన్స్ ఇండిస్టీస్ సంస్థకు 90 శాతం, కెనడాకు చెందిన నికో రిసోర్సెస్ లిమిటెడ్ సంస్థకు పది శాతం వాటాలు ఉన్నాయి. ఈ క్షేత్రం నుంచి రోజుకు 27 నుంచి 30 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల (ఎంఎంఎస్సిఎండి) గ్యాస్ ఉత్పత్తి అవుతోంది. రిలయన్స్ సంస్థ ఇప్పటి వరకూ ఈ బ్లాక్ నుంచి దాదాపు 2.8 ట్రిలియన్ ఎంఎంఎస్సిఎండి సహజ వాయువును ఉత్పత్తి చేసినట్టు లెక్కలు చెబుతున్నాయి. గ్యాస్ను మన రాష్ట్ర అవసరాలకు ఇవ్వకుండా మహారాష్ట్ర, గుజరాత్ లకు తరలించుకుపోతోంది. న్యాయబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన వాటా దక్కడం లేదు.

**ప్రాఫిట్ గ్యాస్ వాటా ఏదీ:**

పెట్రోలియం, సహజవాయువు నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ కంపెనీ కేంద్ర ప్రభుత్వానికి వాటా రూపంలో ఉచితంగా గ్యాస్ను సరఫరా చేయాలి. దీనినే ప్రాఫిట్ గ్యాస్ అంటారు. ఆ రకంగా కేంద్రానికి లభించే ప్రాఫిట్ గ్యాస్లో 50 శాతం రాష్ట్రాలకు ఇవ్వాల్సి ఉంది. కేంద్రానికి మిగిలిన 50 శాతం కూడా న్యాయంగా అయితే నిక్షేపాలు కనుగొనబడిన ప్రాంతానికి సరసమైన ధరకు సరఫరా చేయాల్సి ఉంది. కనీసం ఒఎన్జిసి సరఫరా చేసే ధరకైనా ఇవ్వాలి. కానీ, దీనికి భిన్నంగా తన వాటాను కేంద్రం గ్యాస్ రూపంలో కాకుండా డబ్బు రూపంలో తీసుకుంటోంది. 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసినట్టు కెజి బేసిన్లో కేంద్రానికి లభించిన ఉచిత గ్యాస్లో 50 శాతం వాటా రాష్ట్రానికి రావాల్సి ఉంది. అయితే, గ్యాస్ భూమిపై కాదు, ఆన్షోర్ కాదుడ ఆఫ్షోర్లో కనుగొన్నారని, దీనిలో రాష్ట్రానికి వాటా ఉండదని కేంద్రప్రభుత్వం వితండ వాదన చేస్తూ రాష్ట్రానికి అన్యాయం చేస్తోంది. దీనిపై రాష్ట్ర పాలకులు నోరు మెదపడం లేదు. కనీసం ఈ గ్యాస్లో 25 శాతం రాష్ట్రానికి కేటాయించినా వ్యవసాయానికి కావాల్సిన ఉచిత విద్యుత్ ను ఆ గ్యాస్తో ఉత్పత్తి చేయొచ్చు. అంటే, మెట్ట ప్రాంత రైతాంగానికి విద్యుత్ అవసరాలను శాశ్వత ప్రాతిపదికన తీర్చే అవకాశం ఉంది.

**గ్యాస్ ఆధారిత స్టీల్ పరిశ్రమలకు అపార అవకాశాలు:**

గుజరాత్లో ఎస్.ఆర్ స్టీల్ కంపెనీ గ్యాస్ ఆధారంగా స్టీల్ను ఉత్పతి చేస్తోంది. మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన గ్యాస్ లభిస్తే అలాంటి పరిశ్రమలు రాష్ట్రంలో కొలువు తీరుతాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచే అవకాశం ఉంటుంది. కేజీ బేసిన్లో ఇప్పటి వరకూ 200 ఎంఎంఎస్ సిఎండి గ్యాస్ నిక్షేపాలను కనుగొన్నారు. ఒక ఎంఎంఎస్సిఎండి గ్యాస్ సుమారు రూ.1000 కోట్ల విలువైన పారిశ్రామిక పెట్టుబడిని ఆకర్షించగలదు. అంటే, కేజీ బేసిన్ గ్యాస్లో సగాన్ని ఉపయోగించుకున్నా మనం లక్షల కోట్ల రూపాయల విలువైన పారిశ్రామిక పెట్టుబడులను అకర్షించే వీలుంటుంది.

## వైసీపీ పార్లమెంటు స్టేట్ సెక్రటరీగా..
# మేడపాటి షర్మిలా రెడ్డి

- ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన వైఎస్సార్ సీపీ అధిష్టానం
- హర్షం వ్యక్తం చేస్తున్న షర్మిలా రెడ్డి వర్గీయులు, పార్టీ శ్రేణులు..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పార్టీ కోసం నిస్వార్థంగా, అకుంఠిత దీక్షతో శ్రమించే ఎవరైనా ఒకసారి పడితే..వారెక్కడున్నా గుర్తించి పట్టం కట్టడం అలవాటు. ఇటువంటి సద్గుణం నేతలలో చాలా అరుదుగా కనిపిస్తుంది. అవసరానికి మాత్రం ఉపయోగించుకుని..ఆ తరువాత కరివేపాకు మాదిరిగా తీసి అవతల పారేసే నేటి రాజకీయాలలో జగన్మోహన్ రెడ్డి పదవిలో ఉన్నా లేకున్నా.. అన్నా అనే సరికి అన్నగా

మిగతా 2



## విద్యార్థుల సౌకర్యాలకు
# అత్యధిక ప్రాధాన్యత

- మోరంపూడి స్కూల్కు 10వ తరగతి అనుమతి
- సీఎస్ఆర్ నిధులు రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15 :** మోరంపూడి సిటీ మున్సిపల్ కార్పోరేషన్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి వరకు మాత్రమే ఉండటంతో, 9వ తరగతి తర్వాత విద్యార్థులు హైవే దాటి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ప్రజల అభ్యర్థన మేరకు గత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలకు 9వ తరగతి అనుమతి తీసుకువచ్చామని, ఇప్పుడు 10వ తరగతి కూడా మంజూరు చేయించామని వెల్లడించారు. రూ. 25 లక్షలు పేపర్ మిల్లు - మిగతా వార్త 2లో

## విపత్తు నివారణలో
# అత్యంత అప్రమత్తతో ఉండాలి

- అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన కలెక్టర్



**ఏలూరు, ఏప్రిల్, 15 (మనసులో మాట)..** విపత్తు నివారణలో అత్యంత అప్రమత్తతో ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖకు రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల రూపాయలతో కేటాయించిన ఆధునిక సౌకర్యాలతో కూడిన 3 వాహనాలను, బోట్లు, డ్రాగన్ లైట్స్ వంటి ఆధునిక పరికరాలను స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్ట నివారణలో రాష్ట్ర విపత్తు నివారణ దళం సేవలు ఎంతో ముఖ్యమైనవన్నారు. ఆ సమయంలో రాష్ట్ర విపత్తు నివారణ దళం అయిన అగ్నిమాపక శాఖ అధికారులు అత్యంత అప్రమత్తతో వ్యవహరించి నష్ట నివారణ చర్యలు తీసుకోవలసి ఉందన్నారు. అగ్నిమాపక శాఖ కు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా 2 కోట్ల రూపాయల విలువైన 3 అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు, బోట్లు, డ్రాగన్ లైట్స్ వంటి ఆధునిక పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిందన్నారు. అగ్నిమాపక భద్రత వారోత్సవాలను జిల్లాలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణకు, ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి విపత్తు సమయంలో ప్రభుత్వం అందించిన ఆధునిక వాహనాలు, పరికరాల సహాయంతో వేగంగా స్పందించి నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖాధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక భద్రత చర్యలపై ముద్రించిన కరపత్రం, పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విడుదల చేశారు.



## ఆమె రారు..
## ఆయన టైమ్ కి
# రాలేరు!

- ఫేస్ బుక్ లో పోస్టు పెడితే జయంతి అయిపోతుందా!?..
- వలస నేత పురంధేశ్వరి చౌదరీ ?
- కాంగ్రెస్ సీనియర్ నేత జేటీ రామారావు సూటి ప్రశ్న

మిగతా 2



## సీఎం చంద్రబాబు పర్యటన
# స్థలం పరిశీలన

**నిడదవోలు (మనసులో మాట) ఏప్రిల్ 15..** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు పట్టణంలో 18 శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిడదవోలు పర్యటన సందర్భంగా నిడదవోలు పట్టణం గాంధీనగర్ లో ఉన్న "మాలకోడు" చెరువు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి , జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ మరియు జిల్లా అధికారులతో కలిసి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతం అంతా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు అధికార యంత్రాంగం, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఈ మార్చి2026 ఫలితాలు విడుదల

**- 'తూర్పు' లో మొదటి సంవత్సరం 82 శాతం, రెండవ సంవత్సరం 86 శాతం ఉత్తీర్ణత**
**- ఏపీఎస్ డబ్ల్యూఆర్ లో అత్యుత్తమ ఫలితాలు**
**- ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో అధిక ఉత్తీర్ణత శాతం నమోదు - ఆర్ఐఓ ఐ శారద**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ (ఐపీఈ) మార్చి2026 ఫలితాలు విడుదలైన సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో విద్యార్థులు ఉత్తీర్ణతలో గణనీయమైన ప్రతిభ కనబర్చారు. మొదటి సంవత్సరంలో మొత్తం పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 82 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మేనేజ్‌మెంట్ వారీగా చూస్తే ఏపీఎస్ డబ్ల్యూఆర్ కళాశాలల్లో 481 మంది పరీక్ష రాయగా 401 మంది (83.3 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ కళాశాలల్లో 1794 మంది హాజరై 780 మంది (43.4 శాతం) ఉత్తీర్ణత సాధించగా, ఎయిడెడ్ కళాశాలల్లో 95 మందిలో 17 మంది (17.8 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో 17,676 మంది హాజరై 15,063 మంది (85.2 శాతం) ఉత్తీర్ణులై అత్యుత్తమ ఫలితాలు నమోదు అయ్యాయి.
రెండవ సంవత్సరంలో మొత్తం ఉత్తీర్ణత శాతం 86 శాతంగా నమోదైంది. ఏపీఎస్ డబ్ల్యూఆర్ కళాశాలల్లో 420 మంది హాజరై 389 మంది (92.67 శాతం) ఉత్తీర్ణులై అగ్రస్థానంలో నిలిచారు. ప్రభుత్వ కళాశాలల్లో 1508 మంది పరీక్ష రాయగా 926 మంది (61.43 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఎయిడెడ్ కళాశాలల్లో 114 మందిలో 41 మంది (35.9 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇతర మేనేజ్‌మెంట్‌లలో 342 మంది హాజరై 180 మంది (52.6 శాతం) ఉత్తీర్ణత సాధించగా, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో 16,370 మంది హాజరై 14,171 మంది (86.50 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ వివరాలను ప్రాంతీయ పరిశీలనాధికారి, ఇంటర్మీడియట్ విద్యామండలి, రాజమహేంద్రవరం ఐ శారద బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో వెల్లడించారు.

### ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోనసీమ జిల్లా రాష్ట్ర స్థాయిలో ద్వితీయ సంవత్సరం 16 వ స్థానం, ప్రథమ సంవత్సరం 18 వ స్థానం దక్కింది - డిఈఓ

**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్15:** ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ సంవత్సరం 18వ స్థానం ద్వితీయ సంవత్సరం 16వ స్థానాలు దక్కించుకున్నాయని డిఈఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం జనరల్ ఫలితాలలో 9953 మందికి గాను7258 మంది ఉత్తీర్ణత సాధించారు .ఉత్తీర్ణత శాతం72.92 శాతం కాగా మొదటి సంవత్సరం జనరల్ ఫలితాలలో 10965 మందికిగాను 7580 ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 69.13 గా ఉందన్నారు. ద్వితీయ సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 1842 మందికి గాను 1039 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఉత్తీర్ణత శాతం 56.4గా ఉందన్నారు. మొదటి సంవత్సరం వొకేషనల్ 2182 మందికి గాను 895 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 41 గా ఉందని డిఈఓ తెలిపారు.

# వైసీపీ పార్లమెంటు స్టేట్ సెక్రటరీగా.. మేడపాటి షర్మిళా రెడ్డి

- మొదటి పేజీ తరువాయి నిండు మనసుతో మానవత్వంతో స్పందిస్తారని చెబుతుంటారు.
**ఇక అసలు విషయానికొస్తే..** రాజమహేంద్రవరం నగరానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మేడపాటి షర్మిళా రెడ్డి.. ఈమెకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటు)గా పార్టీ అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పార్టీ శ్రేణులు, షర్మిళా రెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి సొంత సోదరి పేరు, ఈమె పేరు షర్మిళా రెడ్డే. సొంత సోదరి రాజకీయ నేపథ్యంలో జగన్ కు దూరంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ ఆ స్థానాన్ని మేడపాటి షర్మిళా రెడ్డి భర్తీ చేశారని చాలామంది వైసీపీ శ్రేణులు అంటుంటారు. రక్షా బంధన్ పండుగ వచ్చిందంటే..జగన్ కు రాఖీ కట్టేటందుకు ఎంత దూరంలో ఉన్నా మేడపాటి షర్మిళా రెడ్డి వెళతారని, జగన్మోహన్ రెడ్డి చేతికి రాఖీ కట్టి, స్వీట్స్ తినిపించి వస్తారని చెబుతారు. అందుకే 2019 ఎన్నికల సమయంలో మేడపాటి షర్మిళా రెడ్డిని జగన్మోహన్ రెడ్డి సంధించిన బాణం అనే ప్రచారం జరిగింది. ప్రతిపక్ష పార్టీలకు దీటైన సమాధానం, సవాళ్ళు విసరగలిగే రాజకీయ పరిజ్ఞానం ఆమె సొంతం. 2014లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. నగర పాలక సంస్థ ఎన్నికలలో వైసీపీ మేయర్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో తలపడ్డారు. అయితే ఆ ఎన్నికలలో



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు లభించకపోవడంతో ప్రతిపక్ష నాయకురాలిగా..అధికార టీడీపీ అక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించారు. మంచి గుర్తింపు పొందారు. అప్పుడే జగన్మోహన్ రెడ్డి దృష్టిలో మంచి నాయకురాలిగా షర్మిళా రెడ్డి గుర్తింపు పొందారు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి అలుపెరగకుండా కృషి చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) తొలి చైర్ పర్సన్ గా బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించారు. రెండేళ్ళ పదవీ కాలంలో షర్మిళా రెడ్డి మంచి పేరు పొందారు. అటు తర్వాత ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా పార్టీ అధిష్టానం నియమించింది. కానీ రాష్ట్రంలో వైసీపీ ఓటమి కారణంగా ఆ పదవిని వీడాల్సి వచ్చింది. తనకు పదవులు ముఖ్యం కాదు..పార్టీ, తమ అధినేత జగన్మోహన్ రెడ్డి సీఎం కావడమే ప్రధానమని పదే పదే చెప్పే షర్మిళా రెడ్డి..వైసీపీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా, సుశిక్షితురాలైన సైనికురాలి మాదిరిగా ముందుండటం ఆమెకే చెల్లింది. ఇటీవల వైసీపీ అధిష్టానం ఆమెను పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమించింది. తాజాగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటు) గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.
నిజానికి షర్మిళా రెడ్డి రాజకీయ ఉన్నతి సాదాసీదాగా వచ్చిందేమీ కాదు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి పార్టీ రాష్ట్ర కార్యదర్శి హోదా వరించడం వెనుక ఎన్నో కష్టాలు, అవమానాలు, హేళనలు..రాజకీయంగా ఎదగకుండా అణచి వేయడానికి అనేక వ్యూహాలు. ఆర్థికంగా, మానసికంగా కష్టాలు. ఇవి కొందరికే తెలుస్తాయి. మేడపాటి షర్మిళా రెడ్డి కొట్టేసిందిరా జాక్ పాట్ అనే వాళ్ళకు అంత వరకే తెలుసు. కానీ షర్మిళా రెడ్డి పార్టీ కోసం ఎంత కష్టపడ్డారో ఆమెకు కూడా తెలియనన్ని విషయాలు జగన్మోహన్ రెడ్డికి తెలుసు. ఎంతైనా షర్మిళా రెడ్డి అన్న కదా. చెల్లెలను ఎలా కాపాడుకోవాలో జగన్మోహన్ రెడ్డికి తెలిసినంతగా మరెవరికీ తెలియదేమో. ఏదైనా.. మేడపాటి షర్మిళా రెడ్డికి 'మనసులో మాట' తరపున ఆల్ దీ బెస్ట్.

# ఆమె రారు..ఆయన టైమ్ కి రాలేరు!

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** "రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి చౌదరి.. ప్రజల మధ్యకి రావడానికే భయపడుతున్నారా? మహాత్మా జ్యోతి రావు పూలే, అంబేద్కర్ జయంతి వంటి గొప్ప రోజులలో కూడా ప్రత్యక్షంగా పాల్గొనకుండా, కేవలం వాట్సాప్, ఫేస్‌బుక్ పోస్టులతోనే నాటకం ఆడటం దళిత, బీసీ సమాజాన్ని అవమానించడమేనని ఏపీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జేటీ రామారావు తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ఎంపీ పురందేశ్వరి తీరుపై జేటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో సందేశాలు పెట్టడం ఒక్కటే నాయకత్వం కాదని, కాలనీల్లోకి వెళ్లి ప్రజల బాధలు వినడం నిజమైన



బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజలతో సంబంధం లేకుండా, కేవలం ఫొటోలు, పోస్టులతో రాజకీయాలు చేయడం ఇకపై సాగదని హెచ్చరించారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎన్నికలప్పుడు మాత్రమే బీజేపీ నాయకులకు గుర్తురావడం సిగ్గుచేటన్నారు. ఇక రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పనితీరు పూర్తిగా నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉదయం 7 గంటలకు వస్తానని చెప్పి, మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజలను వేచి పెట్టడం ప్రజల సమయాన్ని తక్కువ చేసి చూడడమే కాదా? అని ఘాటుగా ప్రశ్నించారు. ఎవరు వచ్చినా, రాకపోయినా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను తాము తూర్పు గోదావరి జిల్లాలో ఘనంగా నిర్వహించామని స్పష్టం చేశారు. ప్రజల మధ్యకి రాని నాయకులను ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. "ప్రజల మధ్య లేని నాయకత్వంఁ సోషల్ మీడియాలో మాత్రమే ఉన్న నాయకత్వంఁ ప్రజలకు ఉపయోగం లేనిదే!" అని ఆ ప్రకటనలో జేటీ రామారావు ఘాటుగా వ్యాఖ్యానించారు.

# విద్యార్థుల సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత

- మొదటి పేజీ తరువాయి సీఎస్ఆర్ నిధులతో మోరంపూడిలోని సిటీ స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర పాలక సంస్థ అధికారులు, స్కూల్ సిబ్బందితో సమీక్షించారు.
అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రి సిటీ పరిధిలోని మోరంపూడి స్కూల్, వీఎల్ పురం శ్యామలాంబ స్కూల్, జాంపేట నేషనల్ బేసిక్ స్కూల్‌లకు 10వ తరగతి అనుమతులు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ఏపీ పేపర్ మిల్స్ సీఎస్ఆర్ నిధుల ద్వారా సుమారు రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. టెన్త్ క్లాస్ విద్యార్థుల కోసం రెండు అంతస్తుల భవన నిర్మాణం చేయడం




జరుగుతోందన్నారు. అలాగే అదనపు బేసిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాట్లు, నాణ్యతతో కూడిన సౌకర్యాల కల్పన చేపడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సీఎస్ఆర్ నిధుల వినియోగంపై పారదర్శకత లేకపోయిందని విమర్శించిన ఎమ్మెల్యే వాసు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రతి రూపాయిని విద్య, వైద్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకంగా వినియోగిస్తోందని తెలిపారు. స్థానికంగా 10వ తరగతి అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులు హైవే దాటే ప్రమాదం తప్పి, తల్లిదండ్రులకు మనశ్శాంతి కలుగుతుందని అన్నారు.
ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధులు అందించిన ఏపీ పేపర్ మిల్స్ యాజమాన్యానికి, పనులను పర్యవేక్షిస్తున్న స్థానిక నాయకులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బందికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.
అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ఆరా తీశారు. స్థానిక టీడీపీ నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.




## ఖండవల్లి లక్ష్మీకి అంబేద్కర్ రమాబాయి అవార్డు

రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15: అనేక రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మహిళా చైర్ పర్సన్ ఖండవల్లి లక్ష్మీకి బీఆర్ అంబేద్కర్ రమాబాయి అవార్డు అందజేశారు. విశాఖపట్నానికి చెందిన జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ అధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు విశాఖలోని డిస్ట్రిక్ట్ పబ్లిక్ లైబ్రరీ హాలులో నిర్వహించారు. బర్త్ డే వేడుకలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని ఆవిష్కరించడంతోపాటు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనేక రంగాలలో విశిష్ట సేవలు అందించిన ఖండవల్లి లక్ష్మీ కి బీఆర్ అంబేద్కర్ రమాబాయి అవార్డు అందజేశారు. అనంతరం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తల సమావేశంలో జిల్లా, రాష్ట్ర కమిటీలు విస్తరణ జరిగింది. ఈ కార్యక్రమం జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మాముడూరి వర ప్రసాద్ ఆధ్వర్యంలో జరగగా ఆర్పీఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పిట్ట వర ప్రసాద్, విశాఖ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవేంద్ర ప్రసాద్, తూర్పు గోదావరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సాల్మన్ జార్జ్, కే లక్ష్మీ ముఖ్య అతిథులుగా..ఐఎన్టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్ రాజశేఖర్, జనసేన పార్టీ విశాఖ నార్త్ ఇంచార్జి పసుపులేటి ఉష కిరణ్, బీసీవై పార్టీ నమ్మి అప్పలరాజు, తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ సెక్రటరీ ఎస్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## 17న జాబ్ మేళా

- రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్



రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15: తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో రేపు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో ఫిన్సర్వ్ కాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, కంపెనీలోని రాజమండ్రి పరిసర ప్రాంతంలో గల పలు రకాల పోస్టుల భర్తీ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును న్నాయని ఆయన తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన, అలాగే ఎంబీఏ పూర్తి చేసి అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా employment.ap.gov.in లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, బయో డేటా, రెజ్యూమ్, ఆధార్, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

# అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా.. అవగాహనా కార్యక్రమాలు

## -నేటి ఉదయం వై జంక్షన్ వద్ద నుండి భారీ ర్యాలీ ప్రారంభం






రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15: ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక రైల్వే స్టేషన్, బస్ గ్యారేజ్, బస్ కాంప్లెక్స్లలో సహాయ అగ్నిమాపక అధికారి పేరూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్నిమాపక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్, ఆయిల్ తదితర అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తుల నుంచి సురక్షితంగా బయటపడే విధానాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా వివరించారు. అలాగే ప్రజలకు పాంప్లెట్స్, వాల్ పోస్టర్లు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నేటి (గురువారం) ఉదయం 10 గంటలకు జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ చేకూరి కీర్తి సమక్షంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం (వై జంక్షన్) నుంచి ఆర్యాపురం అగ్నిమాపక కేంద్రం వరకు నిర్వహించనున్న అవగాహనా ర్యాలీని ప్రారంభించనున్నారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వీటీ కళాశాల, రాజీవ్ గాంధీ కళాశాలల ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొననున్నారు. అదనంగా.. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఆందోళన చెందకుండా సమయస్ఫూర్తితో స్పందించడం, ప్రాథమిక అగ్నిమాపక పరికరాలను సరిగా వినియోగించడం, అత్యవసర సేవలను వెంటనే సంప్రదించడం ద్వారా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తగ్గించవచ్చని అధికారులు సూచించారు. ప్రజలందరూ అగ్నిమాపక భద్రతా నియమాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఉర్దూ అకాడమీలకు కంప్యూటర్లు కేటాయించడం హర్షణీయం..

## - టీడీపీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్



రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15: మైనారిటీల అభివృద్ధి, ఉర్దూ భాష పరిరక్షణ, ప్రోత్సాహం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడెమీ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రభుత్వ సలహాదారు ఎంఏ అహమ్మద్ షరీఫ్ లకు టీడీపీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు షేక్ సుభాన్ కృతజ్ఞతలు తెలిపారు. 2025-26 సంవత్సరానికి ఉర్దూ అకాడమీ 100 శాతం బడ్జెట్ వినియోగం సాధించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఇది మైనారిటీ విద్యా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 36 ఉర్దూ అకాడమీ కేంద్రాలకు దాదాపు 300 నూతన కంప్యూటర్లు కేటాయించి యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఈ అభివృద్ధి చర్యల వెనుక ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి నాశ్యం మహమ్మద్ ఫరూఖ్ మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడెమీ చైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షిబ్లీ కృషి, అంకితభావం సమాజం పట్ల ఉన్న నిబద్ధత ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఈ మహోన్నత కార్యక్రమాన్ని తమ భవిష్యత్తు అభివృద్ధికి ముస్లిం యువత సద్వినియోగం చేసుకోవాలని షేక్ సుభాన్ కోరారు.

# పూడి శ్రీహరి అక్రమ అరెస్టు.. అప్రజాస్వామ్యం

**-అంబేద్కర్ జయంతి రోజున ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం**

**-రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తే సహించేది లేదు - మాట్లాడే హక్కును హరిస్తున్న టీడీపీ ప్రభుత్వ చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం**

**-వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్**




రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ( మీడియా విభాగం) పూడి శ్రీహరి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్రంలో అప్రజాస్వామికంగా కోడి శ్రీహరిని అరెస్టు చేశారని అన్నారు. నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్పష్టంగా తాము అధికారంలో వస్తే రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తామని అన్నారని గుర్తు చేశారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున ప్రజాస్వామ్యానికి ఏ విధమైన విలువా లేకుండా అక్రమ అరెస్టులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే హక్కు లేదా అని ప్రశ్నించారు. కోడి శ్రీహరి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి వెళుతున్న సందర్భంలో కొంతమంది పోలీసులు సివిల్ డ్రెస్ లలో వచ్చి అక్రమ అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టు వారెంట్, ఏ విధమైన అనుమతి లేకుండా నేరుగా వారి ఇంటికి వెళ్లి తనిఖీలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ విధమైన చర్యల వల్ల ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని అన్నారు. సామాన్య వ్యక్తులపై ప్రభుత్వం గూండాగిరి, రౌడీయిజం చేస్తున్నట్లు వ్యవహరించడం సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వ చర్యను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. చట్టాన్ని ఇప్పుడు మీ చేతుల్లోకి తీసుకోవద్దని, న్యాయం ఉండని చట్టాలు ఉన్నాయని వాటి ప్రకారం అనుసరించాలని కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు.
కనీసం నోటీసు ఇవ్వకుండా, ఇంటికి వెళ్లి వస్తానన్నా వినకుండా ఒక ఉగ్రవాదిని పట్టుకున్నట్లుగా బలవంతం గా తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని, ఇది సుప్రీం కోర్టు మార్గదర్శకాల ఉల్లంఘన అని అన్నారు. ఈ విధమైన చర్య మానవహక్కుల ఉల్లంఘనగా అభివర్ణిం చారు. రాష్ట్రంలో అతి పెద్ద రాజకీయ పార్టీ ప్రధాన కార్యదర్శిని ఈ విధంగా నిర్బంధించడం అత్యంత దారుణమని అన్నారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, కక్షసాధింపు చర్యలకు పోలీసులు సహకరిస్తున్నారని ఈ ఘటన రుజువు చేస్తోందని విమర్శించారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు చట్టాన్నే ఉల్లంఘించడం ఆందోళనకరమని అన్నారు. ఈ నేపథ్యంలో.. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూడి శ్రీహరిని వెంటనే విడుదల చేయాలని డీజీపీని మాజీ ఎంపీ భరత్ కోరారు.



## పెదపూడిలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

**పెదపూడి(మనసులో మాట) ఏప్రిల్ 15..** పెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేంద్ర రెడ్డి అధ్యక్షతన బుధవారం అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నాయకులు ప్రజా సమస్య పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాలన్నారు. అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకోసం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చాటి చెప్పాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోరారు. పింఛన్లు, నూతన రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ పథకాల కోరుతూ అనేకమంది అర్జీలను అందించారు. ప్రజా దర్బార్లో ప్రజలు ఇచ్చే ఆర్జీలను అధికారులు పరిశీలించి, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు రామకృష్ణారెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ లో పాల్గొన్నారు. అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుట్టుక సూర్యకుమారి, అనపర్తి కన్వీనర్ నల్లమిల్లి మనోహర్ రెడ్డి, పెదపూడి మండల కన్వీనర్ పుట్ట గంగాధర్ చౌదరి, సాగునీటి సంఘాల డిసి చైర్మన్ సానా శ్రీనివాసరావు సొసైటీల చైర్మన్లు నేతలు అధికారులుతదితరులు పాల్గొన్నారు

### తణుకు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ




**తణుకు (మనసులో మాట),ఏప్రిల్15:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తణుకు పట్టణంలోని కోర్టు బయట ఆవరణలో దాతల వితరణతో మజ్జిగ చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంతో పాటు ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయి. మండుతున్న ఎండల్లో ప్రయాణికులు, కార్మికులు, సాధారణ ప్రజలు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరుకుంటూ, సేవాభావంతో ముందుకొచ్చిన ఆర్యవైశ్య సేవా సంఘం, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## ఏఎస్ఓ పోస్టుకు దరఖాస్తుచేయడానికి గడువు పొడిగింపు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** తూర్పు గోదావరి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టు భర్తీకి స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు దరఖాస్తుల సమర్పణ తేదీని మరో మూడు రోజులు పొడిగించినట్టు అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎస్ సుభాషిణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా 'జిల్లా ప్రాజెక్టు కార్యాలయం, సమగ్ర శిక్ష, రాజమహేంద్రవరం' చిరునామాకు పంపాలన్నారు. నోటిఫికేషన్, దరఖాస్తు నమూనా, నియమావళికి ఎంఈఓలు, సమగ్ర శిక్ష, జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయాల్లో సంప్రదించ వచ్చని తెలిపారు. దరఖాస్తులను ఎస్ఎస్ఆర్ జేవై ఓఆరీజీ వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మరింత సమాచారానికి 9866 77 9398 నెంబరులో సంప్రదించాలని సుభాషిణి సూచించారు.

# అభినవ శ్రీకృష్ణదేవరాయలు.. నార్ని కేదారేశ్వరుడు

### - 97వ జయంతి సభలో వక్తలు - పలువురు కళాకారులను సత్కరించిన దేశినీడి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** కళలు, కళాకారులను ప్రోత్సహించి, కళా రంగానికి ఎనలేని సేవలు అందజేసిన నార్ని కేదారేశ్వరుడు అభినవ శ్రీకృష్ణ దేవరాయలని పలువురు నివాళులర్పించారు. బుధవారం రాత్రి స్థానిక గోదావరి గట్టున గల శ్రీ జ్ఞాన సరస్వతీ పీఠం ప్రాంగణం సరస్వతీ ఘాట్ లో నార్ని 97వ జయంతిని దేశినీడి బల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాకా సంస్థ కార్యదర్శి రమణ, సరస్వతీ ఆలయ వ్యవస్థాపకుడు తోట సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులు పళనీస్వామి, మధు, కాశీ విశ్వనాథ్, నాగ శ్రీశయన్, శ్రీసాయి జోషిత్ లను సముచిత రీతిన సత్కరించారు. వీరంతా ఈ నెల 12న స్థానిక ఆనం కళా కేంద్రం నార్ని కేదారేశ్వరుడు కళా ప్రాంగణంలో నార్ని కేదారేశ్వరుడు జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన సంగీత, సాంస్కృతిక స్వర్ణోత్సవ వైభవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సందర్భంగా తమతమ కళా ప్రదర్శనలతో ఎందరో ప్రముఖుల అభినందనలు పొందారు. బుధవారం నార్ని కేదారేశ్వరుడు జయంతి సందర్భంగా సత్కరించారు. తొలుత నార్ని కేదారేశ్వరుడు చిత్రపటానికి పుష్పంజలి ఘటించి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరం కళలకు కణాచిగా పేర్గాంచడం వెనుక నార్ని కేదారేశ్వరుడి కృషే ప్రధాన కారణమని అన్నారు. ఎప్పుడో 500 సంవత్సరాల క్రిందట శ్రీకృష్ణ దేవరాయలు గురించి వినడమే కానీ..నార్ని అభినవ శ్రీకృష్ణ దేవరాయలు అని నివాళు లర్పించారు. స్థానిక ఆనం కళాకేంద్రం ఆడిటోరియం, సంగీత నృత్య కళాశాల నార్ని కేదారేశ్వరుడు జ్ఞాపకాలే అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం వేలాది రూపాయలు విరాళాలుగా ఇచ్చి ఆనం కళా కేంద్రం, సంగీత నృత్య కళాశాల అభివృద్ధికి కృషి చేయడం సామాన్య విషయం కాదన్నారు. ఆయన కాంస్య విగ్రహాన్ని గోదావరి గట్టున కానీ, ఆనం కళా కేంద్రం వద్ద గానీ ఏర్పాటు చేయాలని పలువురు ఈ సందర్భంగా సూచించారు. అలాగే నార్ని శత జయంతి కార్యక్రమాలు ప్రభుత్వం ఘనంగా నిర్వహించేలా నగరంలోని ప్రముఖులు కృషి చేయాలన్నారు. నార్ని కేదారేశ్వరుడు నిత్య స్మరణీయుడు, ప్రాతః స్మరణీయుడని.. అటువంటి మహానుభావులను స్మరించుకోవడం, వారు కళా రంగానికి చేసిన సేవలు తలచుకుంటే ఈ నగరం, నగర ప్రజలకు ఎంతో గర్వకారణంగా ఉంటుందన్నారు. నార్ని కేదారేశ్వరుడు లాంటి మహానుభావులు నూటికో కోటికో ఒక్కరు జన్మిస్తారని, కానీ అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. నార్ని కేదారేశ్వరుడు స్మృతులతో పుస్తకాన్ని రూపొందించిన రాకా సంస్థ, ఆ సంస్థ కార్యదర్శి రమణను ఈ సందర్భంగా పలువురు అభినందనలతో ముంచెత్తారు. చివరిగా పళనీస్వామి, మధు తమ అద్భుతమైన గాత్రంతో ఆలపించిన శాస్త్రీయ గీతాలు, శ్రీశయన్ మంచి మాటలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన దేశినీడి బల రామానాయుడు ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో నిమ్మలపూడి వీర్రాజు మాట్లాడుతూ నార్ని కేదారేశ్వరుడితో తమకున్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు.

# నేడు కేజీ బేసిన్ గ్యాస్, చమురు సాధన కోసం సదస్సు

### - మన గ్యాస్ మన చమురు మన ఏపీ హక్కు -ఏపీ కు 50 శాతం వాటా ఇవ్వాల్సిందే
### - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటి పాక మధు, సీపీఎం జిల్లా కార్యదర్శి టీ అరుణ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** కేజీ బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి ఆధ్వర్యంలో నేటి (గురువారం) ఉదయం 10 గంటలకు నగరంలో సంహిత కన్వెషన్ హాల్ లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, సీపీఎం జిల్లా కార్యదర్శి టీ అరుణ్ తెలిపారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్, మధు మాట్లాడుతూ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి కన్వీనర్ నాయకులు చలసాని శ్రీనివాస్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ లక్ష్మణరావు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, చీకట్ల వెంకటేశ్వరరావు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి సుందరరామరాజు తదితరులు 12 మంది వక్తలు రానున్నారని తెలిపారు.

కాకినాడకు 30 కి.మీ. దూరంలో చమురు ఉత్పత్తి జరుగుతుందని అన్నారు. గతంలో గాడిమొగలోనూ గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందని గుర్తు చేశారు. సహజ వనరులు ఒ క ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించేప్పుడు ఆ రాష్ట్రానికి పన్నులు చెల్లించాలనే సుప్రీం కోర్టు తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ వనరులు ఆ రాష్ట్రానికి 50 శాతం దక్కాలని 12వ ఫైనాన్స్ చెప్పిందని అన్నారు. అయితే పెట్రోలియం స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా 2013లో నిర్వహించిన సమావేశ ఏకగ్రీవ తీర్మానాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేజీ బేసిన్ గ్యాస్ చమురు నిక్షేపాలు ఏ ప్రాంతం నుంచి తీసుకెళితే ఆ రాష్ట్రానికి రాయల్టీగా చెల్లించాలని అన్నారు. రాజస్థాన్ కు, మరి కొన్ని రాష్ట్రాలకు ప్రతి ఏటా ఐదువేల కోట్ల రూపాయలు ఈ విధంగా చెల్లిస్తున్నారని వివరించారు. ఈ రాష్ట్రం నుంచి అధిక మొత్తంలో గ్యాస్, చమురు నిక్షేపాలను తరలిస్తున్న నేపథ్యంలో ఐదు వేల కోట్ల పైబడి వచ్చే అవకాశం ఉందని, కానీ ఆంధ్ర రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదని అన్నారు. ప్రజల గ్యాస్ అవసరాల కోసం ఉచితంగా పంపిణీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం ప్రభుత్వానికి అందజేసిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా తమ వద్ద ఉందని వివరించారు. ఆ నాటి ఒప్పందం ప్రకారం 50 శాతం వాటా రాష్ట్రానికి కేటాయిస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఆనాటి లెక్కల ప్రకారం గ్యాస్ ఉచితంగా పంపిణీ చేయవచ్చు అన్నారు. చమురు రేట్లు కూడా తగ్గించే అవకాశం ఉందని, ఆ పని చేయటంలేదని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కేజీ బేసిన్‌లో డీ6 రిలయన్స్ కు కేటాయించారని.. 10 టీఎఫ్ సీలు ఉత్పత్తి అవుతుందని ఆనాడు చెప్పారని గుర్తు చేశారు. తర్వాత కాలంలో 3 టీఎఫ్సీల కంటే అధికంగా రావట్లేదని, కావున ప్రభుత్వమే తమకు తిరిగి చెల్లించాలని కోరిందని వివరిస్తూ, ఇది పూర్తిగా మోసపూరితమని అన్నారు. డీ6 బ్లాకు నుంచి గుజరాత్ కూ అక్కడి నుంచి ఇతర దేశాలకు తరలించి లక్షల కోట్లు లాభాలు ఆర్జించిందని తెలిపారు. అదే రిలయన్స్ డీ5 ఓఎన్జీసీ నుంచి పైపులు వేసి దొంగతనంగా గ్యాస్ ను పట్టుకుపోయిందని, ఆనాటి లెక్క ప్రకారం ఏటా 10వేల కోట్ల విలువ చేసే చమురుని తరలించుకుపోయిందని కేంద్ర ప్రభుత్వం నిర్ధారణ చేసిన తర్వాత కూడా రిలయన్స్ పై ఎటువంటి నేరం, శిక్ష ఎటువంటి రాయల్టీ చెల్లింపులు లేవని అన్నారు. సహజ వనరులు మొత్తాన్ని రిలయన్స్ వంటి సంస్థలు లక్షల కోట్లు ఆర్జిస్తుంటే, రాష్ట్ర ప్రజలు గ్యాస్ అందుబాటులో లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆ రోజు అనేక మంది మేధావులు, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు ఆందోళన చేశాయని గుర్తు చేశారు. ఈ 20 ఏళ్లలో వచ్చిన మార్పులు రీత్యా ప్రజల అవసరాలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు పెద్ద ఎత్తున ఆందోళన చేసి సాధించాలనే సంకల్పంతో కేజీ బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి ఏర్పడిందని అన్నారు. "మన గ్యాస్ మనకే దక్కాలి" అనే నినాదంతో జరిగే ఈ సదస్సుకు అన్నివర్గాల ప్రజలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బీ పవన్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్లం వెంకటేశ్వరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పూర్ణిమ రాజ్, ఐ సుబ్రహ్మణ్యం, వీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సామర్లకోట ( మనసులో మాట) ఏప్రిల్ 15;** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం జీ. మేడపాడు పిఏసిఎస్ సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప బుధవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సామర్లకోట మండలంలో 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రావు తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు ధాన్యం అమ్మకాలు సాగించవచ్చునని, దాన్యం అమ్మకాల సొమ్ము 24గంటల్లో రైతు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను కాకినాడ ఏడి ఏ .దుర్గా లక్ష్మీ వివరించారు. పిఏసిఎస్ చైర్మన్ పాలకుర్తి రవిబాబు, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రెడ్డి నేతలు గుమ్మెళ్ళ రామకృష్ణ, తోటకూర శ్రీనివాసరావు, మూసిరెడ్డి శ్రీరాములు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనుబాబు, రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా సుష్మిత

- పార్టీ అధినాయకులకు కృతజ్ఞతలు తెలిపిన వనమాడి సుష్మిత
- రాజ్యసభ సభ్యుడు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు సానా సతీష్ బాబు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15 ...** పార్టీ కోసం ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన తనకు రాష్ట్రస్థాయిలో స్థానం కల్పించి నందుకు వనమాడి సుస్మిత ఉమా శంకర్, ముందుగా అధినాయకుడు చంద్రబాబు నాయుడు కి, యువ నాయకుడు లోకేష్ బాబుకి, కాకినాడ జిల్లాలో తమ వెన్నంట ఉండి ముందుకు నడిపించిన రాజ్యసభ సభ్యులు, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు సానా సతీష్ బాబుకి, సిటీ ఎమ్మెల్యే వనమడి కొండబాబుకి, వనమాలి సత్యనారాయణకి సుస్మిత ఉమా శంకర్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తాము ఎప్పుడు ప్రజల పక్షాన ఉండి ప్రజలు యోగక్షేమాలు చూసుకునే విషయంలో తమకు వెన్నుదన్నుగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పార్టీ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తనమీద నమ్మకంతో పార్టీ అప్పచెప్పిన పదవికి వన్నె తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తానని సుస్మిత ఉమా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దేశంలోనే తొలి డిజిటల్ జనాభా గణనని 2026- 27లో నిర్వహించబడుతోంది

## - కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 15:** 2021లో జరగాల్సిన జనాభా గణన కోవిడ్ కారణంగా ఆలస్యమై, ఇప్పుడు అత్యాధునిక సాంకేతికతతో 2026- 27లో దేశంలోనే మొదటిసారిగా జనాభా గణన నిర్వహించ బడుతోందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.

భారతదేశంలో 17 వ జనాభా గణన 2027ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. జిల్లాలో జరగనున్న 17వ విడత డిజిటల్ జనాభా గణన కార్యక్రమాన్నీ సమర్ధవం తంగా నిర్వహిం చేందుకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తాహసిల్దార్లు ఎంపీడీవోలు సాంకేతిక సహాయకులలతో టెలి కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనాభా గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అవస రమైన సూచనలు చేస్తూ క్షేత్రస్థాయి వరకు దిశా నిర్దేశాలు అందించారు. జనాభా గణన 2027 సన్నద్ధతలో భాగంగా కీలక అంశాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ విప్లవం ద్వారా స్వయం గణన మునుపెన్నడూ లేని విధంగా పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తాహసిల్దార్లు ఎంపీడీవోలు క్షేత్రస్థాయి లో ఎన్యుమరే టర్ల నియామకం, శిక్షణ మరియు పర్యవేక్షణ బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాల న్నారు. డిజిటల్ డేటా నమోదులో తలెత్తే సాంకేతిక ఇబ్బందు లను వెంటనే పరిష్కరించి, ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలన్నారు. జనాభా గణన అనేది దేశాభివృద్ధికి కీలకమైన ప్రక్రియని, నిర్దేశించిన గడువులోగా వంద శాతం డేటా సేకరణ పూర్తి కావాలని స్పష్టం చేశారు. స్వయం గణన వల్ల సమయం ఆదా అవుతుందని, గోప్యత పాటింపబడుతుందని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి గ్రామం మరియు వార్డు స్థాయిలో



మొబైల్ యాప్ వినియో గంపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఇంటర్నెట్ సదుపాయం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో టెక్నికల్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు..

ప్రతి గృహాన్ని కవరేజ్ చేస్తూ ప్రజల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.జనాభా గణన ప్రక్రియలో పాల్గొనే ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లు తమ బాధ్య తలను నిబద్ధతతో నిర్వ హించాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకారం పొందాలని తెలిపారు. అలాగే, సమాచార భద్రత, గోప్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దేశంలోనే తొలి డిజిటల్ జనాభా గణనని గతంలో 2021లో జరగాల్సిన ఈ ప్రక్రియ కోవిడ్ కారణంగా ఆలస్యమై, ఇప్పుడు అత్యాధునిక సాంకేతికతతో 2026- 27లో నిర్వహించ బడుతోందన్నారు.పూర్తి డిజిటల్ ప్రక్రియ ఈసారి జనాభా లెక్కల సేకరణలో కాగితం వాడకాన్ని తగ్గించి, మొబైల్ యాప్‌లను ఉప యోగిస్తున్నారన్నారు గణన అధికారులు తమ స్మార్ట్ ఫోన్ లేదా టాబ్లెట్‌ల ద్వా రా నేరుగా వివరాలను నమోదు చేస్తారన్నారు. దీనివల్ల డేటా సేకరణ వేగంగా మరియు ఖచ్చి తంగా జరుగుతుంద న్నారు. స్వయం గణన ప్రజలు ప్రభుత్వ కార్యా లయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా లేదా ఎన్యుమరేటర్ కోసం వేచి చూడకుండా, తమ వివరాలను తామే ఆన్‌లైన్ పోర్ట ల్ (se.census.gov.in) ద్వారా నమోదు చేసుకోవ చ్చునన్నారు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ అయ్యి వివరాలు నింప వచ్చున న్నారు వివరాలు నమోదు చేశాక ఒక 16 అంకెల రాజు ×ణ వస్తుందన్నారు . ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ ×ణ చూపిస్తే సరిపోతుంద న్నారు.రెండు దశల ప్రక్రియ జనాభా గణన ప్రధానంగా రెండు దశల్లో జరుగుతుందన్నారు మొదటి దశ ఏప్రి ల్ - సెప్టెంబర్ 2026 గృహ గణన ఇందులో ఇంటి నంబర్, గోడలు,కప్పు ఏ మెటీరియల్‌తో కట్టారు, ఇంట్లో ఉన్నసౌకర్యాలు తాగునీరు, విద్యుత్, టాయిలెట్ వంటివి మరియు ఆస్తుల గురించి వివరాలు సేకరిస్తారన్నారు. రెండవ దశ ఫిబ్రవరి 2027జనాభా గణన . ఇందులో ప్రతి వ్యక్తి పేరు, వయస్సు, విద్య, వృత్తి, మతం మరియు కులం వంటి వ్యక్తిగత వివరాలను సేకరిస్తారన్నారు.కులగణన ఈ 17 వ జనాభా గణనలో ఒక ముఖ్యమైన మార్పు కుల గణన. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి సారిగా పూర్తిస్థాయిలో కులాల వారీగా డేటాను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.. ఇది సంక్షేమ పథకాల అమలు కు మరియు రిజర్వేషన్ల విధానాలకు కీలక ఆధారం కానుందన్నారు తొలి దశ లో అడిగే ప్రశ్నలలో ఇంటి యాజమాన్య స్థితి సొంత మా అద్దెదా, తాగునీటి సౌకర్యం మరియు లభ్యత.

వంట గ్యాస్ కనెక్షన్ ఉందా డిజిటల్ పరికరాలు స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్, లాప్‌టాప్ వాడుతున్నారా ప్రయాణ సాధనాలు సైకిల్,స్కూటర్, కారు వాడుతున్నది తెలుసుకోవాలన్నారు ఈ డిజిటల్ విధానం వల్ల సమాచారం అత్యంత గోప్యంగా ఉండటమే కాకుండా, విశ్లేషణ కూడా వేగంగా పూర్తయి ఫలి తాలు త్వరగా వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు, జిల్లా యంత్రాంగం సమ న్వయంతో జనాభా గణనను విజయవంతం చేయాలన్నారు. అర్ధగణాంకాధికారి మురళీకృష్ణ డిఆర్డిఏ, డ్వామా పిడి డి రాంబాబు తాహసిల్దార్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# భవిష్యత్ విజేతలకు ఒక ప్రేరణాత్మక సందేశం

**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 15 :** వెస్ట్ బెర్రీ పాఠశాలలో 8, 9, 11 తరగతుల విద్యార్థులకు ఒక అసాధారణ పర్యటన గురించి పరిచయం చేశాము పరిమితులు అనేవి కేవలం మన మనసులోనే ఉంటాయని నిరూపించిన ఒక యువ విజేత కథ. అన్మిష వర్మ అంతర్జాతీయ పర్వతారోహకుడుగా పేరుపొంది వరల్డ్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ గా ఎదగడం మనం గర్వించదగిన విషయం. ప్రపంచంలోని అత్యంత కఠినమైన పర్వతాలను అధిరోహించడం వెనుక ఆయన క్రమశిక్షణ, ధైర్యం, మరియు అచంచలమైన పట్టుదలె ఆయన విజయానికి పునాదులని చెప్పవచ్చు. ఆయన అత్యంత ఎత్తులను అధిరోహించి, ప్రాణాపాయ సవాళ్లను ఎదుర్కొని,



రికార్డులను మాత్రమే కాదు ఇతరులు తమపై పెట్టుకున్న నమ్మకం పెంచుకునేలా వారిని ప్రేరేపించడానికి నిరంతరం సరిహద్దులను దాటుతున్నారు. భారతీయులమైన మనందరం ఇలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆయన మా పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు తమ గొప్ప సందేశాన్ని ఇవ్వడం మా అదృష్టం..ఎంతటి గొప్ప విజయమైనా మన పరిధి దాటి ఒక చిన్న అడుగు వేయడం తోనే ప్రారంభమౌతుంది అనడంలో సందేహం లేదు అని ఆయన మాటల ద్వారా విద్యార్థులు గ్రహించారు. ఇంతటి అపూర్వ అవకాశం కలిగించి మా విద్యార్థులకు చక్కని సందేశాన్ని అందించిన వర్మ కి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

# మానవతా దృక్పథం అలవర్చుకోవాలి...

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** నిస్సహాయులకు ఊరట కలిగించడానికి గాను స్థానికంగా ఎవరి పరిధిలో వారు మానవతా దృక్పథంతో సహాయపడటాన్ని అలవరుచుకోవాలని నాళం మల్లీశ్వరి పేర్కొన్నారు. రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఇన్నర్ వీల్ క్లబ్




ఆధ్వర్యంలో ఇందుకూరి నీలిమ రాజ్ సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైనందిన జీవితంలో చేస్తున్న పనులను బట్టి మంచి చేస్తే మంచి, చెడు చేస్తే చెడు ఫలితాలు తప్పవని అన్నారు .ఆ దిశగా మన సంపాదనలో కొంత భాగాన్ని తోటి మానవుల సుఖసంతోల కోసం ఖర్చు చేయాలని తద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందన్నారు. క్లబ్ అధ్యక్షురాలు బి. భానుమతి మాట్లాడుతూ డెన్మార్కు కు చెందిన ఇందుకూరి నీలిమరాజ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లక్ష్మీ బంగారం ,నరహరిశెట్టి అనిత, పద్మావతి, నూలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాదాలపై అవగాహన

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** కాకినాడ లో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండో రోజు బుధవారం జిల్లా అగ్నిమాపక అధికారి (అదనపు బాధ్యతలు) వి.సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక భానుగుడి, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అవగాహన కల్పించారు. అగ్నిప్రమాద నిరోధక పరికరాలు అగ్నిమాపక వాహనాలు వినియోగం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజెప్పారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

### రాష్ట్ర టీడీపీ కమిటీలో ఉమ్మడి...

## తూర్పుగోదావరి జిల్లా నాయకులకు చోటు

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** రాష్ట్ర టీడీపీ పార్టీలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులకు చోటు లభించింది. రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులుగా యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ జాతీయ ఉపాధ్యక్షులు సానా సతీష్ బాబు, రెడ్డి సుబ్రహ్మణ్యం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వనమాడి వెంకటేశ్వరరావు రాష్ట్ర అధికార ప్రతినిధిగా సుంకర పావని... రాష్ట్ర కార్యదర్శులుగా కటకంశెట్టి బాబి, పిల్లి అనంతలక్ష్మి, రాజా సూరిబాబు రాజు, మోకా ఆనంద్ సాగర్, చెరుకూరి సాయిరాం, ఎర్ర వేణుగోపాల్ రాయుడు, వంతల రాజేశ్వరి, తుమ్మల సునీత, వనమాడి సుస్మిత, ఎం అను రాజేశ్వరి, కొప్పిశెట్టి మాధవరావు, నక్క చిట్టిబాబు, మజ్జి పద్మావతి, హేలనన్ ప్రశాంత్ కుమార్' లకు చోటు లభించింది.

## క్రీడలలో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు

### నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** యువత క్రీడలలో రాణించాలని తద్వారా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించవచ్చునని,,అంతే కాకుండా ఆరోగ్యం కూడా చేకూరుతుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఐడిఎల్ కళాశాలలో జరుగుతున్న అంతర్ కళాశాల క్రీడాపోటీలలో పాల్గొన్న క్రీడాకారులతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను తెలుగుదేశం పార్టీ,నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఇప్పటికే క్రీడాకారులకు ట్రాక్ సూట్లు, క్రీడా పరికరాలు అందించామని గుర్తు చేశారు. క్రీడాకారులకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈసందర్భంగా క్రీడాకారులకు భోజనం అందించారు. ప్రిన్సిపాల్ డా.టి. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ గీత, హెచ్ఓడి మెంటార్ డా.కె.స్వామి తదితరులు ఫౌండేషన్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సుబ్బును ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫ్రాంచైజర్ ఎం.రవికుమార్, పిడి వి.శ్రీను, జట్టు కెప్టెన్ కిషోర్, క్రీడాకారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన లక్ష్యం..వ్యవస్థ ప్రక్షాళన

**- రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలే జనసేనాని ప్రస్థానానికి దిక్సూచి**

**- రాజమహేంద్రవరంలో సమరభేరి.. అనుశ్రీ సత్యనారాయణ సమక్షంలో భారీగా పార్టీలోకి యువత**

**- రాజకీయ అధికారం కంటే సామాజిక బాధ్యతకే అగ్రతాంబూలం.. - రక్తదానంతో చాటిన సేవా నిరతి**

**- బేరి మోహిత్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది యువకులు పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో పార్టీలోకి..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 14:** రాజమహేం ద్రవరం గడ్డపై జనసేన సమర శంఖం పూరించింది. సమాజంలో పేరుకుపో యిన అసమానతలను తొలగించి, వ్యవస్థను ప్రక్షాళన చేయటమే లక్ష్యంగా జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ చేపట్టిన సిద్ధాంత పోరాటం యువతలో పెను చైతన్యాన్ని నింపుతోంది. డాక్టర్ అంబేడ్కర్ జయంతోత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరం నగర జనసేన పార్టీ కార్యాలయం జనసంద్రాన్ని తలపించింది. భారత రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి నివాళులర్పించిన అనంతరం నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేడ్కర్ సాగించిన పోరాటమే జనసేన పార్టీకి స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలవడమే పార్టీ ప్రాథమిక కర్తవ్యమని, కేవలం అధికారం కోసం కాకుండా సామాజిక బాధ్యతతో పనిచేయడమే ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బేరి మోహిత్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది యువకులు పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరడం జనసేన పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపితే..ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చనీయాంశమైంది. నూతనంగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన నాయకత్వం, వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి యువత క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చింది. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం యువతలో పెరుగుతున్న ఈ రాజకీయ స్పృహ శుభ సూచకమని, సమర్థవంతమైన నాయకత్వం తోడైతే రాజకీయాల్లో సరికొత్త మార్పులు సంభవిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పిలుపు మేరకు చేపట్టిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయడం మించిన సేవ లేదని చాటుతూ పార్టీ శ్రేణులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ డైరెక్టర్ గంటా స్వరూప, సోమాలమ్మ గుడి డైరెక్టర్ తొర్లపాటి శాలిని, మార్కండేయస్వామి దేవాలయం డైరెక్టర్ బూడిద గౌతమి, బసవ సూర్యకుమారి, బోయిలాపల్లి సుందరయ్య, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ గుత్తుల సత్యనారాయణ (బుల్లి) తదితరులు పాల్గొని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో గళం కలిపారు. సామాజిక చైతన్యం, సేవ, రాజకీయ పోరాటం మేళవించిన ఈ కార్యక్రమం జనసేన శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. వ్యవస్థలో సమూల మార్పు కోసం జనసేనాని వెంటే నడుస్తామని ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రతినబూనారు. నవ సమాజ నిర్మాణంలో యువతే వెన్నెముక అని చాటిన ఈ కార్యక్రమం నగరంలో పార్టీ బలాన్ని చాటిచెప్పింది.

# పేదవారికి పట్టెడన్నం పెట్టడమే కూటమి ప్రభుత్వ సంకల్పం

**- అన్నం పెట్టే లక్షణం మాది, విధ్వంసం సృష్టించే లక్షణం వైసీపీది - కొత్తపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు**



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 15..** పేదవారికి పట్టెడన్నం పెట్టడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం కొత్తపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి,తదితరులతో కలిసి పాల్గొన్నారు. తొలితగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నా క్యాంటీన్ ని ప్రారంభించారు. మాట్లాడుతూ సమాజమే ఎదేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అని ప్రజల కనీస అవసరాలయిన తిండి, బట్ట, నీడ అందించడమే ధ్యేయంగా ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు పేద ప్రజల అభ్యున్నతి కోసమే తెలుగుదేశం పార్టీ మూల సిద్ధాంతంగా పాటుపడుతుందన్నారు. ఆ క్రమంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అన్న ఎన్టీఆర్ పేరు మీద అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అనేక మంది పేద ప్రజలకు రూ.5లకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం భోజనం అందిస్తూ అన్న క్యాంటీన్లలో వందలాదిమందికి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్నా క్యాంటీన్లను విధ్వంసం చేశారన్నారు. మరలా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 207 అన్నా క్యాంటీన్లు పేద ప్రజల కడుపు నింపుతున్నాయన్నారు. అందరికీ పట్టెడన్నం దొరకాలి,ఆకలితో ఎవ్వరూ ఉండకూడదన్న తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం భూమికగా ఈ అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయన్నారు. మరలా బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు 62 అన్నా క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. నేడు కొత్తపేటలో అన్న క్యాంటీన్ ప్రారంభించామన్నారు.

400 మందికి రూ. 5కే మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. 8 కోట్ల 80 లక్షలమందికి ఇప్పటివరకు అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం పెట్టడం జరిగిందన్నారు. ప్రతిరోజు రెండు లక్షల పదివేల మందికి అన్నా క్యాంటీన్ల ద్వారా మూడు పూటలా భోజనం అందుతుందన్నారు. కొత్తపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభించడం శుభ పరిణామమని,త్వరలోనే రావులపాలెంలో సైతం అన్నా క్యాంటీన్ ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. తప్పకుండా మంజూరు చేస్తామని వారు హామీ ఇచ్చారని, .నేడు ప్రజలు కూడా ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ప్రభుత్వం పేద ప్రజలకు పట్టెడన్నం పెడుతుంది? ఏ నాయకులు విధ్వంసం సృష్టిస్తామని అంటున్నారో ఆలోచించుకోవాలన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లను జగన్ రద్దు చేశాడన్నారు. అన్నం పెట్టే పార్టీ కావాలా? విధ్వంసం సృష్టించే పార్టీ కావాలా? అనేది ప్రజలు ఆలోచించుకునే గత ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తెచ్చారన్నారు. కొత్తపేటలో ప్రభుత్వ కార్యాలయాలు, హాస్పటల్స్ నడుమ అన్న క్యాంటీన్ ప్రారంభించడం చాలా బాగుందన్నారు. రావులపాలెం లో కూడా అన్నా క్యాంటీన్ పెట్టాలని ముఖ్యమంత్రి ని, మునిసిపల్ శాఖ మంత్రి నారాయణను కోరడం జరిగిందని. త్వరలోనే రావులపాలెం లో కూడా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మొదటి విడతగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, అందించడం జరుగుతుందన్నారు. అన్నా క్యాంటీన్ లో పేదలకు ఎవరైనా భోజనం స్పాన్సర్ చేద్దామనుకున్నా కూడా పుట్టినరోజు కానీ, పెళ్లి రోజు కానీ ఇతర కార్యక్రమాలకు స్పాన్సర్ చేయవచ్చన్నారు. బుధవారం నాడు అన్నా క్యాంటీన్ లో పేదవారికి మధ్యాహ్న భోజనాన్ని యువ నాయకులు బండారు శ్రీ కృష్ణ సందీప్ తన పుట్టినరోజు సందర్భంగా రూ 13600 స్పాన్సర్ చేశారు. ఆయనను ఎమ్మెల్యే బండారు అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు స్వయంగా అందరికీ భోజనాలు వడ్డించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేసి భోజనం పై అడిగి తెలుసుకున్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేసి అన్న క్యాంటీన్ ను ఇక్కడ ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు,కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ ఉప అధ్యక్షుడు ముత్యాల బాబ్జి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్,బండారు కృష్ణ సందీప్, కార్పొరేషన్ డైరెక్టర్లు చిలువూరు సతీష్ రాజు,మిద్దె ఆదినారాయణ,బుసి జయలక్ష్మి భాస్కరరావు, ధర్మాల రామకృష్ణ, రెడ్డి శ్రీను ,కొప్పిశెట్టి ప్రసాద్,రెడ్డి తాతాజీ,పల్లి యేసు, చావల జగన్నాథం,కముజు గంగాధర్,కదలి భీమేశ్వరావు,విల్లా మారుతి, కొత్తపేట మండలం తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులైన

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**- శుభాకాంక్షలు తెలియజేసిన తెదేపా నాయకులు**

**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 15..** తెలుగుదేశం పార్టీ అత్యున్నత విభాగమైన పొలిట్ బ్యూరోలోకి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం రాగా అందులో జగ్గంపేట శాసనసభ్యుడు , తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూను అధిష్టానం నియమించింది. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు నిర్వహించి జ్యోతుల నెహ్రూ ను పూలమాలలతోనూ శాలువా లతోను, పూల బుకేల తోనూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సీనియార్టీ కి దక్కిన గౌరవం అని ఈ సందర్భంగా టిడిపి అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కుంచే రాజా, భూపాలపట్నం ప్రసాద్, జాస్తి వసంత్, రేఖ బుల్లి రాజు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, కంచిమర్తి రాఘవ, యల్లమిల్లి సీఎం, మహిళా శక్తి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బిళ్లనందూరు గ్రామంలో భూముల రీసర్వే పై

# అవగాహన సదస్సు- ర్యాలీ




**కోటనందూరు( మనసులో మాట) ఏప్రిల్ 15..** కోటనందూరు మండలం, బిళ్ళనందూరు గ్రామంలో భూములు రీ సర్వే పై అవగాహన సదస్సు- ర్యాలీ నిర్వహించినట్లు తాహసిల్దార్ పి వి వి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కోఆపరేటివ్ సొసైటీ త్రి మాన్ కమిటీ మెంబర్ బైలపూడి శ్రీరామ్మూర్తి, మాతిరెడ్డి బాపిరాజులు విచ్చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో త్వరలో భూములు రీసర్వే జరుగుతున్నా యని రైతులందరూ తమ భూమి యొక్క వివరములు అధికారులకు, సర్వేయర్లకు చూపించి సర్వే చేయించుకోవాలని తెలియజేశారు. రిసర్వే వలన భూములు కోల్పోతున్నామన్న అపోహలను తొలగించుకోవాలని, భూమి యజమానులు,రైతులు, గ్రామ ప్రజలు సర్వే కి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లోకవరపు కృష్ణ, లగుడు స్వామి నాయుడు, మారుతిరెడ్డి కృష్ణ, మండల డిప్యూటీ సర్వేయర్ వి ఎస్ ఎస్ మరియు విఆర్ఓ లు హాజరయ్యారు.



# పేదలకు వరం.. అన్నా క్యాంటీన్లు

**- ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం**

**- గోపాలపురంలో గ్రామీణ అన్నా క్యాంటీన్ ప్రారంభం - ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**



**గోపాలపురం / రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** పేదలకు అన్నా క్యాంటిన్లు పెద్ద వరమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అభివర్ణించారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలనే సత్సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించి, ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం అందిస్తున్నారని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని గోపాలపురం ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడుతూ పేదలు, కర్షకులు, దినసరి కూలీలకు తక్కువ ధరలో పోషకాహారం అందించడం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసిన కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్నా క్యాంటీన్లను సాధారణ హోటళ్లుగా చూడకూడదని, శ్రామిక జీవుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ సేవను అందిస్తోందన్నారు.

తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా నాలుగు మండలాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రారంభోత్సవాన్ని పండగలా జరుపుకోవడం అన్నా క్యాంటీన్లపై ప్రజలకు ఉన్న ఆదరణకు నిదర్శనమని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలు, కర్షకులు, శ్రమజీవులకు ఇది ఎంతో ఉపయుక్తమైన పథకమని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా స్థానిక నాయకులు సామాజిక బాధ్యతతో స్వంత ఖర్చులతో అన్నా క్యాంటీన్‌ను నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ అన్నా క్యాంటీన్ ద్వారా ఉదయం అల్పాహారం ఉదయం 7 నుంచి 9 వరకు, మధ్యాహ్నం భోజనం మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఉదయం 300 మందికి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం 300 మందికి ఐదు రూపాయలకే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యాద్దనపూడి బ్రహ్మారాజు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ఎంపీడీవో రాజా మనోహర్, ఆర్ఎంసీ (పీహెచ్) ఈఈ సాంబశివరావు, ఎస్ఈ రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ పై

# అక్కడి ప్రజలు, కమిషనర్ ఆగ్రహం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** స్థానిక కల్పనా సెంటర్, బ్యాంక్ పేట ప్రాంతమైన 31 32 34 వార్డుల్లో కమిషనర్ సత్యనారాయణ విస్తృతంగా శానిటేషన్ పనులను పరిశీలించారు . డివిజన్లో నెలకొన్న పలు సమస్యలను అక్కడి ప్రజలు, తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్చార్జిలు,బంగారు సత్తిబాబు, పి.అప్పారావు(బుజ్జి), చంద్రశేఖర్, వీధిలైట్లు, శానిటేషన్ లోపాలు, డ్రైనేజీ వ్యవస్థ ను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు . పారిశుధ్యం లోపంపై సెంట్రింగ్ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు పలు సమస్యలను వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలు డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపార సముదాయాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన వ్యాపారులను పిలిచి డ్రైనేజీలపై ఆక్రమణ చేయడం సరికాదని హెచ్చరించారు. అదేవిధంగా త్రాగినీటి కొళాయిల ద్వారా వచ్చే నీటితో ఎక్కడికక్కడ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృద్వి చరణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు,సచివాల సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 15..** స్థానిక గోకవరం రోడ్డులో పంచాయతీరాజ్ అధిక గృహం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ బుధవారం జగ్గంపేట శాసనసభ్యుడు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు 600 మందికి ఐదు రూపాయల భోజనం టికెట్స్ తీసుకుని వచ్చిన వారందరికీ భోజనం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంది అని నిరూపించారని కూడు గుడ్డ నీడ నినాదంతో టిడిపిని ప్రారంభించుకున్నామని 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఐదు రూపాయలకే టిఫిను భోజనం, ఇలా మూడు పూటలా అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగిందని అప్పుడు జగ్గంపేటలో టిడిపి నాయకులు కార్యకర్తలు సహకారంతో ఐదు సంవత్సరాల పాటు ప్రతి సోమవారం 500 మందికి ఉచిత భోజనం నిర్వహించామని ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు జగ్గంపేటకు అన్నా క్యాంటీన్ మంజూరు చేయటంతో పేదల ఐదు రూపాయలకే భోజనం దొరుకుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్ ఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, కందుల చిట్టిబాబు,జీను మణిబాబు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, బస్వా వీరబాబు, కోర్పు సాయి తేజ, గెద్దాడ సత్యవేణి, పైడిపాల సూరిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, దాసరి తమన్న దొర, గాజింగం సత్తిబాబు, తోట రవి, కుంచె రాజా, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, జాస్తి వసంత్, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, ఉప్పలపాటి బుల్లెబ్బు, కుంచె తాతాజీ, పోలినాటి ధర్మానందకుమారి, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.



## కోటనందూరు పీహెచ్సీకి బెడ్ ను బహూకరించిన అప్పలరాజు

**కోటనందూరు( మనసులో మాట) ఏప్రిల్ 15..** కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కోటనందూరు గ్రామానికి చెందిన చప్పా అప్పలరాజు రోగుల సౌకర్యార్థము 35 వేల రూపాయలు విలువచేసే బెడ్ ను అల్లూరి సీతారామరాజు కమిటీ ద్వారా బహుకరించారు.వీరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అల్లూరి సీతారామరాజు సేవా కమిటీవారు అభినందించారు. మన గ్రామానికి సంబంధించిన హాస్పిటల్ కు ఉండవలసిన మౌలిక సదుపాయాల కల్పన కు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, సీతారామరాజు కమిటీ వారు విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## 55 శాతం ఉత్తీర్ణత



**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 15..** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 55% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు గురువారం మండల కేంద్రమైన కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 82 మంది విద్యార్థులు హాజరుకాగా 45 మంది విద్యార్థులు సాధించాలని తెలిపారు కట్ట శిరీష బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను967 మార్కులు ,జెక్కే జ్యోతి 960 మార్కులు సాధించి ప్రథమ , ద్వితీయ స్థానంలో నిలిచారని , ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో యాళ్ళ తనూజ 955 మార్కులు ,టేకుమూడి శ్రీను 944 సాధించి ప్రథమ సాధించారని, ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో వెంకే భానుప్రియ 914 , షేక్ తనీషా 897 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో మొదటి సంవత్సరం మీరేటి గీతా శివ సాయి 450 మార్కులులక్ష్మిఎంపీసీ విభాగంలో అన్యం సిరి లక్ష్మి 454 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఉత్తీర్ణత అయిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ జనసేన నాయకుడు అన్యం శ్రీరామచంద్రమూర్తి తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఎంపీడీవో రాంబాబు మండల వ్యవసాయ అధికారి అశోక్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది గ్రామస్తులు అభినందించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఎం ఎన్ ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు



**అనపర్తి (మనసులో మాట ) ఏప్రిల్ 15:** సీనియర్ ఇంటర్ ఎంపీసీ 987 సాధించిన కె.మానస, బైపిసి లో 984 సాధించిన ఓ. జనని, సి ఈ సి లో 967 సాధించిన బి . కామేశ్వరి లను మరియు జూనియర్ ఇంటర్ లో ఎంపీసీ లో 465 సాధించిన కె.వైష్ణవి, బైపీసీ లో 451 సాధించిన టి.ఉమాదేవి , సి ఈ సి లో 482 సాధించిన కీర్తన లను అభినందించిన అనపర్తి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ,యువ నాయకులు మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఆర్ విద్యాసంస్థల చైర్మెన్ ఎమ్. అనంత సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ టి.సతిష్ రెడ్డి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

### రాజానగరంలో అట్టహాసంగా ప్రారంభమైన

# గ్రామీణ ప్రాంతంలో అన్నా క్యాంటీన్

### - పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం - ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**రాజానగరం / రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** రాజానగరం నియోజకవర్గం రాజానగరంలో రాష్ట్ర ప్రభుత్వం రూరల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఆర్డీఓ ఆర్ శివ రాముడు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నా క్యాంటీన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, ప్రజలకు భోజన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్నా క్యాంటీన్‌లను పునః ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నా క్యాంటీన్‌లు పేదలు, కార్మికులు, రోజువారీ శ్రామికులకు తక్కువ ధరలో భోజనం అందించే గొప్ప సామాజిక సేవా కార్యక్రమమన్నారు. గతంలో నిలిచిపోయిన ఈ సేవలను తిరిగి ప్రారంభించటం ద్వారా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదన్నారు. రాజానగరంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం పట్ల స్థానిక ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ చర్యను అభినందించారు. ఈ క్యాంటీన్ ద్వారా పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎంతో ప్రయోజనం పొందనున్నారని అభిప్రాయపడ్డారు. రాబోయే కాలంలో కూడా ప్రజయోపయోగ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు.

## 2026-ఇంటర్ పరీక్ష ఫలితాలలో భీమవరం తిరుమల విద్యార్థుల ప్రభంజనం



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 15** : నేడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో భీమవరం తిరుమల జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎమ్.పి.సి. విభాగంలో 470 మార్కులకు గాను 467 మార్కులతో పి.ఎమ్.దీప కార్తీక సాయి, జి. దివ్య శ్రీ, డి. రిషితరామ్, వి. శ్రీనిధి మరియు పి. మోహన్య భీమవరం పట్టణంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవటంతో పాటు ఒకరికి లేదా ఇద్దరికి కాకుండా 51 మందికి 465 మార్కులు పైగా రావటం అత్యద్భుతమైన ఫలితాలు సాధించటానికి నిదర్శనం అని తెలియజేసారు. 460 పైగా సాధించిన వారు 298 మంది, 450 పైగా సాధించిన వారు 577 మంది, 440 పైగా సాధించిన వారు 711 మంది, 420 పైగా సాధించినవారు 913 మంది, 400 పైగా సాధించిన వారు 1019 మంది అలాగే, బై.పి.సి. విభాగంలో 455 మార్కులకు గాను 450 మార్కులతో జి. శర్మ మరియు జి.ఆర్. లక్ష్మీ భవాని ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, 449 పైగా మార్కులు సాధించినవారు 9 మంది, 440 పైగా సాధించిన వారు 50 మంది, 400 పైగా సాధించిన వారు 89 మంది సాధించారని తెలియజేసారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎమ్.పి.సి. విభాగంలో 1000 మార్కులకు బి. హర్షిత నాగ సాయి మరియు బి. హేమ అంజలి- 992 మార్కులతో మొదటి స్థానం కైపసం చేసుకోగా, 980 పైగా మార్కులు సాధించినవారు 198 మంది, 970 పైగా సాధించినవారు 332 మంది, 960 పైగా సాధించిన వారు 439 మంది మరియు 900 పైగా సాధించిన వారు 774 మంది. అలాగే బై.పి.సి. విభాగంలో 1000 మార్కులకు జి. మనస్విని- 989 మార్కులతో ప్రథమ స్థానంకైవసం చేసుకోగా, కె. శ్రావ్య మరియు కె. మానస 987 మార్కులు, 980 పైగా మార్కులు సాధించినవారు 21 మంది, 970 పైగా సాధించిన వారు 41 మంది, 900 పైగా సాధించిన వారు 80 మంది అని తెలియజేసారు. విద్యాసంస్థల డైరెక్టర్స్ జి. సతీష్బాబు, ఎస్. సాయిరాజు మరియు పి. శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత 99.5 శాతం మరియు ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత 99.8 శాతం అలాగే ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం బై.పి.సి. విభాగంనందు 100శాతం ఉత్తీర్ణత సాధించారని తెలియజేస్తూ, ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, సిబ్బందికి అభినందనలు మరియు తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియచేసారు.

# ఇంటర్ ఫలితాల్లో వెలిగిన విద్యార్థులు



**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 15:** పల్లె వాతావరణంలో కలలు కనడం సులభమే కానీ వాటిని నిజం చేయడం అంత తేలిక కాదు. కానీ గొల్లపాలెం గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో ఆ అసాధ్యాన్ని సాధ్యంగా మార్చారు. గురువారం విడుదలైన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలు ఆ గ్రామానికి ఒక పండుగలా మార్చాయి పల్లె దారుల్లో నడుస్తూ, కరెంట్ సమస్యలు, సౌకర్యాల కొరత మధ్య చదువుకున్న ఆ విద్యార్థులు తమ ప్రతిభతో మండలాన్ని గర్వపడేలా చేశారు. ముఖ్యంగా ఈ సారి బాలికలు తమ సత్తా చాటుతూ అబ్బాయిల కంటే ముందంజలో నిలిచారు. ఆర్యవటం గ్రామానికి చెందిన పెంకే శ్రీలక్ష్మి, ద్వితీయ సంవత్సరం బైపీసీలో 984 మార్కులు సాధించి మండలంలోనే మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఆమె విజయంతో కుటుంబం మాత్రమే కాదు, మొత్తం గ్రామం ఆనందంలో మునిగిపోయింది. ఇక మొదటి సంవత్సరం బైపీసీలో గొర్రిపూడి గ్రామానికి చెందిన కొప్పిశెట్టి మహాలక్ష్మి 444 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. అదే విధంగా విజయరాయుడు పాలెం గ్రామానికి చెందిన చోడిశెట్టి లలిత బైపీసీలో 438 మార్కులు సాధించి ప్రశంసలు అందుకుంది. ఈ సంవత్సరం కళాశాల మొత్తం 192 విద్యార్దులు పరీక్ష రాయగా 154 విద్యార్దులు పాసయ్యి 81% ఉత్తీర్ణత శాతం నమోదు చేయడం మరో విశేషం. గ్రామీణ ప్రాంతమైన శ్రీ కాకతీయ కళాశాల గొల్లపాలెంలో ఇలాంటి ఫలితాలు రావడం సాధారణ విషయం కాదని, ఇది విద్యార్థుల కష్టంతో పాటు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకత ఫలితమని కళాశాల అకడమిక్ ప్రిన్సిపాల్ ఎమ్. గంగాధర్ తెలిపారు. విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని ముత్తూట్ ఫిన్ కార్ప్ మేనేజర్ రాంబాబు సహా, ఎ.ఒ. రాంబాబు, చక్రవర్తి, సుందర్ సింగ్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అందరూ విద్యార్థులను అభినందించారు.



## ప్రాథమిక చికిత్సలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన

**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 15..** గొల్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాల నందు ఆరోగ్య భారతి అఖిల భారతీయ కార్యదర్శి డాక్టర్ మురళీకృష్ణ ప్రథమ చికిత్స, ,మందులు వాడకుండగా ఆరోగ్యముగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలపై ప్రశ్నలు పిల్లలను అడిగి మరి సమాధానం చెప్పారు ఆపత్కాల సమయాన ప్రథమ చికిత్స ఏ విధంగా చేసుకోవాలి పాము కరిస్తే ఏంచేయాలి తేలు కుడితే ఏంచేయాలో పిల్లలు కు వివరంగా తెలిపారు .విద్యార్థులు అడిగిన అనేక సమస్యల కోసం ఫిట్స్ , హార్ట్ ఎటాక్, ముక్కులో రక్తం కారటం , దెబ్బ తగిలినప్పుడు బ్లీడింగ్ గురించి జాగ్రత్తలు చెప్పారు ఈ సమావేశానికి హెచ్ఎం సుశీలా మణి వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ ,డాక్టర్ శీలా మంతుల వీరభద్రరావు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనపర్తిలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి యువ నాయకుడు మనోజ్ రెడ్డి



**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 15:** అనపర్తి లో 61 లక్షల రూపాయలతో నిర్మించిన "అన్న క్యాంటిన్ భవనం" ను ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్ రెడ్డి. "అన్న క్యాంటిన్" భోజనం టోకెన్స్ అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనంతరం అన్న క్యాంటిన్ లో పేదలతో కలిసి భోజనం చేసి, ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 62 అన్న క్యాంటిన్ లను ప్రారంభించాడం జరిగిందని,పేదలకు ఆకలి తీర్చడమే ధ్యేయంగా అన్న క్యాంటిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వంలో "అన్న క్యాంటిన్" లను మూసేశారు, కూటమి ప్రభుత్వం వచ్చాక మరల పునరుద్ధరణ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల అధికారి దిలీప్ కుమార్..

### - డీఈఓ వాసుదేవరావు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** కొవ్వూరు డివిజన్ ఉప విద్యా శాఖాధికారిగా, పది స్పాట్ కేంద్రంలో డిప్యూటీ క్యాంపు ఆఫీసర్ గా తన విధులను అత్యంత సమర్ధ వంతంగా నిర్వహించి, పది స్పాట్ వాల్యూయేషన్ క్యాంపు విజయవంతంగా పూర్తి చేయడంలో బీ దిలీప్ కుమార్ కీలక పాత్ర పోషించారని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు అన్నారు. స్థానిక బీవీఎం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గత పది రోజులు గా జరుగుతున్న టెన్త్ స్పాట్ క్యాంపు నేటితో ముగిసింది. ఈ నెల 30 వ తేదీన పదవీ విరమణ చేయబోతున్న దిలీప్ కుమార్ ను ఏపీ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దిలీప్ కుమార్ నిబద్ధత గల అధికారి అని, సుదీర్ఘ కాలం రాజమహేంద్రవరం అర్బన్ మండలానికి వారు అందించిన సేవలు ఎనలేనివని డీఈఓ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అమల కుమారి, డీసీఈబీ సెక్రటరీ దేవా అనిత, హెచ్ఎం అసోసియేషన్ ప్రతినిధులు కోలా సత్యనారాయణ, కేవీ రమణారావు, జీ గణపతిరావు, ఎస్ ఎల్ వి రమేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మోడరన్ జూనియర్ కాలేజీ విజయభేరి

**రామచంద్రపురం (మనసులోమాట) ఏప్రిల్ 15..** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సరికొత్త టౌన్ రికార్డులు సృష్టించినట్లు మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి.వి.రావు విలేకరులకు బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ.... సెకండ్ ఇయర్ ఎంపీసీ నందు పి.వి.వి.ఎస్.ఎస్. ఎస్. సంజన 990, ఎ.మనోజ్ 989, జి. పూజిత 989 తో పాటు సీనియర్ ఎంపీసీలో 980 మార్కులుపైబడి 15మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. సీనియర్ బైపీసీ నందు కె. గీతాశ్రీ 987, ఎ. ఎస్. ఎస్. ఆర్. ప్రసన్న 987 మార్కులు సాధించగా సీనియర్ బైపీసీ నందు 980 మార్కులు పైబడి ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. సీనియర్ సీఈసీ నందు ఎం. కామేశ్వరి 974, టి. భువనేశ్వరి 968 సాధించగా 900 పైబడి ఐదుగురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఎంపీసీ నందు ఎస్. దీలీప్ శ్రీ వీరవెంకట్ 466,పి. ప్రశాంతి సౌజన్య 465,ఎ.అనిత 465 మార్కులు సాధించగా,జూనియర్ ఎంపీసీ



నందు 460 పైబడి 20 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అలాగే జూనియర్ బైపీసీ నందు కె.వెంకట శ్రీ నిఖిత 444 , ఎన్ సుధ 443 సాధించగా 400 పైబడి 20 మంది విద్యార్థులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. జూనియర్ సిఈసీ నందు జె.సీతారత్నం 480, బి రేణుక 478 మార్కులు సాధించగా 450 మార్కులు పైబడి 7 గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఎంఈసీ నందు ఎ.దుర్గారావు 472 మార్కులు సాధించినట్లు రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలైన జేఈఈ, ఈఏపీ సెట్,నీట్ పరీక్షలతో పాటు ఐపీఈ మార్కులకు కూడా తమ కాలేజీ నందు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించేలా బోధన చేస్తున్నామన్నారు. అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి,ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్ తో పాటు జూనియర్ కాలేజీ స్టాఫ్ అభినందించారు.

### రావులపాలెం అభయాంజనేయ స్వామి

# ఆలయ పునర్నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 15..** రావులపాలెంలో అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సుమారు రూ.1.50 కోట్లు సీజీఎఫ్ నిధులు మంజూరు కావడంతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ గ్రామస్తుల అభ్యర్థన మేరకు రావులపాలెంలో అభయ ఆంజనేయ స్వామి



ఆలయాన్ని రాతి తో నూతనంగా నిర్మించేందుకు సీజీఎఫ్ నిధుల ద్వారా రూ.1.50 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా పూర్తి అయ్యేలా దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ ఆలయానికి నిర్మాణానికి ఎంతో చొరవతో నిధులు మంజూరుచేయించిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి కృషి

- పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే విధంగా ఆసుపత్రి అభివృద్ధి
- కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రూ.50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి
- ఆసుపత్రి ముందు షెల్టర్ నిర్మాణానికి రూ.రూ.7లక్షల స్వంత నిధులు వెచ్చించిన ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 15..** కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిని పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించే విధంగా అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సుమారు రూ.50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో సమగ్ర ఆధునీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పురుషుల, స్త్రీల వార్డులకు సీలింగ్ ఏర్పాటు చేసి, ఫ్యాన్లు అమర్చినట్లు చెప్పారు. మరుగుదొడ్లలో పూర్తిగా పాడైన ప్లంబింగ్ వ్యవస్థను తొలగించి, ఆధునిక సదుపాయాలతో పునర్నిర్మాణం చేసి, రోగుల సౌకర్యార్థం మంచాలు, పరుపులు , చిన్నపిల్లల వార్డులో బేబీ వార్మర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని మూడు వాటర్ కూలర్లను ఏర్పాటు చేయడం, ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటడం వంటి పనులు చేపట్టినట్లు చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థను



పూర్తిగా మార్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శానిటేషన్ విషయంలో ఎక్కడా రాజీపడబోమని, ఆసుపత్రి పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు కీలకమని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ సహకారం అందిస్తున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కంతంశెట్టి శ్రీనివాస్, పల్లికొండ సుధీర్ కుమార్, చిట్టూరి లక్ష్మి సేవలను అభినందించారు.

ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకారం మరువలేనిదని తెలిపారు. ఏ సమస్యను తెలియజేసినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి కృషి**

కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 1999లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయబడిందని గుర్తుచేశారు. ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులతో ఆసుపత్రి కార్పొరేట్ స్థాయికి చేరువవుతోందని, రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, మందులు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. తన సొంత నిధులతో రూ.7 లక్షల వ్యయంతో ఆసుపత్రి ముందు షెల్టర్ నిర్మించినట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు, వైద్యులు సమిష్టిగా కృషి చేస్తున్నారని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తామని అన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఏడిద హై స్కూల్ ప్లస్

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 15..** మండపేట మండలం ఏడిద హై స్కూల్ ప్లస్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లోతమ సత్తా చాటారు. సెకండ్ ఇయర్ ఫలితాల్లో బైపీసీ లో 976 మార్కులతో పి రమ్యశ్రీ ఎం మేఘన లు పాఠశాల ప్రథమస్థానం పొందారు. 941 మార్కులతో పి మహేశ్వరి ద్వితీయ స్థానం సాధించింది. ఎంపీసీ లో ఎన్. దివ్య 794 మార్కులు ఎన్. మానస 749 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఏ. దివ్య 450 మార్కులు ఏ .జ్యోతి 444 మార్కులు బైపిసి లో సాధించారు. పాఠశాల ఉత్తీర్ణత శాతం బైపీసీలో 88.2 కదా ఎంపీసీలో నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణతసాధించారు. ఇంటర్లో ప్రథమ స్థానం సాధించిన వారికి ప్రముఖ పారిశ్రామికవేత్త నామాల పురుషోత్తం రావు ప్రతి విద్యా సంవత్సరం ఐదు లక్షల రూపాయలు నగదు అందజేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సంవత్సరం ఆ నగదును ఇద్దరు విద్యార్థులు బహుమతిగా అందుకోనున్నారు.

## ద్వారపూడి లో పోషక పక్షోత్సవాలు

### - పౌష్టికాహారం అందరికీ అందివ్వాలి



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 15..** పోషక ఆహారం పిల్లందరికీ అందివ్వాలని మండపేట మండలం డిప్యూటీ ఎండీపీ ఓ, ద్వారపూడి ప్రత్యేక అధికారి దాసరి శ్రీనివాస్ పేర్కొన్నారు.ద్వారాపూడి గ్రామసభ లో, పోషణ పక్వాడ కార్యక్రమం (పోషక వారోత్సవాలు) బుధవారం నిర్వహించారు.పోషణ పక్వాడ 5 థీమ్స్ తో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులు గా మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చేకూరి రమేష్ రాజు, జనసేన అధ్యక్షులు చింతా దొరబాబు లు విచ్చేశారు. ఈ సందర్భంగా సి పీ డి ఓ యు పూర్ణిమ మాట్లాడుతూ ఆట ఆదరితా విద్య అందించాలని పేర్కొన్నారు. స్క్రీన్ టైం తగ్గించడం లో తల్లితండ్రులు సమాజ పాత్ర వివరించారు. అంగన్వాడీల కోసం సమాజ మద్దతు సమీకరణ అవగాహన కల్పించారు. ఈ నెల 9 నుండి 23 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 23వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 8వ 'పోషణ పక్వాడ' కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. జీవితంలోని మొదటి ఆరు సంవత్సరాలలో మెదడు అభివృద్ధిని గరిష్ట స్థాయికి చేర్చడం అనే ఇతివృత్తంతో ఈ ఏడాది పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. గర్భధారణ నుంచి రెండేళ్ల వరకు ఉండే తొలి 1000 రోజులు శిశువుల శారీరక, మానసిక అభివృద్ధికి అత్యంత కీలకమని తెలిపారు. మెదడు అభివృద్ధిలో 85% ఆరేళ్ల వయసు వచ్చేసరికి జరుగుతుందని, అందుకే ఈ దశలో సరైన పోషకాహారం, సంరక్షణ అందించడం ద్వారా వారి భవిష్యత్తును మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. 0-2 సం. పిల్లలలో మెదడు అభివృద్ధి 80% ఉంటుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని సూచించారు. పిల్లలను ఫోన్, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచి, ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ద్వారపూడి పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణ, పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్, ఏ పి ఎం విష్ణు మూర్తి,అంగన్వాడి సూపర్ వైజర్లు సునీత, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం - కలెక్టర్






**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 15:** భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రాబోయే తరాలకు వివాద రహితమైన, పక్కా రాజ ముద్రతో కూడిన భూ హక్కు పత్రాలను అందిం చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొ న్నారు. బుధవారం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్, సీసీ ఎల్ఏ జి జయలక్ష్మి లు వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 22 ఏ భూములు, రీ సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ సర్వే సిబ్బందినీ ఉద్దేశించి ప్రసంగిస్తూ మొత్తం రీ-సర్వే ప్రక్రియ 2027 మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు.

సర్వే సమయంలో రైతుల నుంచి వచ్చిన అభ్యంతరా లు, మ్యుటేషన్ విన్నపా లను ఎప్పటికప్పుడు పరిష్కరించి, భూ రికా ర్డులను ముందుగా స్వచ్ఛీకరించాలని ఆదేశించారు. నాలుగో దశలో భాగంగా చేపట్టిన రీ-సర్వే పనులు తుది దశకు చేరుకున్నాయనీ రి సర్వే లో గ్రౌండ్ ట్రూత్కింగ్ గ్రౌండ్ వాల్యుయేషన్, వెబ్ లాండ్ 13 నోటిఫికేషన్ డ్రాఫ్టర్ వార్ ఫైనల్ ఆర్వోఆర్ అంశాలు సమగ్ర నాణ్యత కచ్చిత త్వంతో పూర్తిచేసి రాజముద్ర తో కూడిన భూ పట్టాలని పంపిణీ చేయా లన్నారు. వివాద రహిత రాజముద్ర పట్టాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొం దించారు ఈ పట్టాలపై ప్రభుత్వ రాజముద్రతో పాటు కచ్చితమైన క్యూఆర్ కోడ్, అక్షాంశ రేఖాంశాల వివరాలు ఉంటాయన్నారు.ఈ కొత్త పట్టాలు పక్కాగా ఉండటం వల్ల భవిష్యత్తులో భూమి కొలతల్లో గానీ, యాజ మాన్య హక్కుల్లో గానీ ఎలాంటి వివాదాలకు తావుండదన్నారు దశల వారీగా నిర్దేశించిన గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి, డాక్యుమెంట్లు సిద్ధం చేయాలన్నారు విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బం దిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ సభలు నిర్వహించి రైతులకు రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని, ప్రతి రైతుకు వారి భూమిపై పూర్తి స్పష్టత నివ్వాలని సూచించారు.

అనంతరం జలదార జల హారతి 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.ఈ వీడియో క్యాన్ఫరెన్స్ అనంతరం జలవనరుల శాఖ ఇంజనీర్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రసంగిస్తూ భూగర్భ జల మట్టాలను పెంపొందించడం మరియు నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిం చడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'జలదార - జల హారతి' 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా నీటి ఎద్దడిని నివారించడానికి ఈ కార్య క్రమం కీలకం కానుందన్నారు. జల సంరక్షణ కట్టడాల పునరుద్ధరణ,గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కాలువల్లో గుర్రపు డెక్క పూడిక తీత పనులను యుద్ధ ప్రాతి పదికన చేప ట్టాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పడుతూ భూగర్భ జలాల స్థాయిని మెరుగుప రచాలన్నారు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం.

జల హారతి - అవగాహన సదస్సులు: నదులు మరియు జల వనరుల వద్ద జల హారతి కార్యక్ర మాలు నిర్వహించి, నీటి ప్రాముఖ్యతపై విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న నీటి వన రుల స్థితిగతులను డిజి టల్ పద్ధతిలో నమోదు చేసి, వంద రోజుల లోపు వాటిని మెరుగుపరచా లన్నారు.ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్, జలవనుల శాఖ డి ఈ వెంకటేశ్వరరావు, జిల్లా రిజిస్టర్ నాగలింగేశ్వరరావు, సూపరిం టెండెంట్ సుబ్బలక్ష్మి తాసిల్దార్ చిన్నబాబు డి టి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా యానిమేటర్లకు ఉచిత మొబైల్ ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట( మనసులో మాట) ఏప్రిల్ 15 ..** కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్న 64 మంది డ్వాక్రా (ఊూా) యానిమేటర్లకు ఉచిత మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ూజుూా) ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు అనేక సంక్షేమ, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ూ౧+ బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, ఉన్నతి వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, అలాగే యాప్‌ల ద్వారా సర్వేలు నిర్వహించడం, సభ్యుల వివరాలు సేకరించడం, డేటా నిక్షిప్తం చేయడం వంటి పనులకు ఈ మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. డ్వాక్రా యానిమేటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరింత ఉత్సాహంతో, బాధ్యతాయు తంగా పనిచేయాలని సూచించారు. అలాగే కొత్తపేట మండలంలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంఎస్ఎంఈ (మీవీజు) ద్వారా అధిక మొత్తంలో బ్యాంకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,అధికారులు, సిబ్బంది, డ్వాక్రా మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కేజిఆర్ఎల్ కళాశాల కంప్యూటర్స్ విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు



**భీమవరం, మనసులో మాట) ఏప్రిల్ 15 :** కేజీఆర్ఎల్ కళాశాల (ఎ)లోని ఎంసిఏ మరియు బి .యస్ సి కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన 15 మంది విద్యార్థులు ప్రముఖ ఐటీ సంస్థ జి యస్ యస్ ఇన్ఫోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల పీజీ కోర్సుల డైరెక్టర్ డా. తోట రామమూర్తి తెలిపారు.

ఈ సందర్భంగా డా. తోట రామమూర్తి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం మరియు కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్య కారణంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందేలా కళాశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులనుకళాశాల అధ్యక్షులు కొటికలపూడి గోవిందా రావు , సెక్రటరీ & కరెస్పాండెంట్ మెంటే రామ్ మనోహర్ , ట్రెజరర్ గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్ , అభినందించారు.ఈ కార్యక్రమం లో జి యస్ యస్ ఇన్ఫోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి సురేష్ ,నాగేంద్ర ,కంప్యూటర్ అధ్యాపకులు ఐజాక్ బాబు , భార్గవి , ఇందిరా సాయి శంకర్ పాల్గొనారు.



## హాస్పిటల్ అభివృద్దే మా లక్ష్యం

**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 15..** హాస్పిటల్ అభివృద్ధి కి మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ముమ్మిడివరం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మొదటి సంవత్సరం విజయవంతం గా పూర్తి చేసుకున్న సందర్భంగా పాలక కమిటీ ని ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు అభినందన సభ ఏర్పాటు చేశారు.హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు బద్రి రమా సత్యనారాయణ, దంగేటి శ్రీను, కుంచె శ్రీను లను పూల మాలలు దుశ్శలువా తో ఘనంగా సత్కరించారు

### అత్యంత వైభవం గా బలుసులమ్మ, కొండాలమ్మ

## జాతర మహోత్సవం

### - ముగిసిన అమ్మవారి జాతరలు



**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 15..** ముమ్మిడివరం మండలం పళ్ళవారిపాలెం లో కొలువై ఉన్న బలుసులమ్మ, కొండాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం సోమవారం, మంగళవారాలు అంగరంగ వైభవం గా సాగింది. సోమవారం రాత్రి అమ్మవారికి, జాగరణ ప్రత్యేక పూజలు జరిపించారు. గత నెల 23 వ తేదీ నుండి ప్రారంభమైన అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం రాత్రి ఊరేగింపు తో ముగిసాయి. రెండు రోజులపాటు అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత వైభవం గా నిర్వహించారు. అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారిని 200 మంది కళాకారులతో భాజా భజంత్రీలతో, బ్యాండ్ మేళాలు ,గరగ నృత్యాలు, బుట్ట బొమ్మల వేషధారణలు, తీన్మార్ డబ్బులు, కోలాటం వాయిద్యాలు, గిరిజన నృత్యాలు, శక్తి వేషాలు, ఆదివాసుల డ్యాన్సుల తో అమ్మవారి ని బాణాసంచా కాల్పులతో ఊరేగింపు నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామాలనుండి అధిక సంఖ్యలో భక్తులతో పళ్ళవారి పాలెం జన సందోహం నిండింది.

## యనమల సీనియార్టీకీ దక్కిన గౌరవం

### - పోలిట్ బ్యూరో సభ్యుడిగా కొనసాగింపు



**తుని (మనసులో మాట) ఏప్రిల్ 15..** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు సీనియార్టీకి గౌరవం దక్కింది. తెలుగుదేశం పార్టీని బలోపేతానికి దిశా నిర్దేశం చేసే కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యం వహించే పార్టీ అత్యున్నత పదవి పోలిట్ బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నా, మరొక అవకాశం ఇస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ పదవిలో యనమల కొనసాగింపుతో తుని నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# నన్నయలో 20 వసంతాల పండుగ

### - 20వ వార్షికోత్సవం - 20 కార్యక్రమాలు - నన్నయ వర్సిటీ ఆవిర్భావ దినోత్సవాల బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ప్రసన్నశ్రీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 20వ వార్షికోత్సవం (22 ఏప్రిల్ 2026) సందర్భంగా 20 రకాల థీమ్స్ తో చక్కని కార్యక్రమాలను వీసీ ఆచార్య ఎస్ పసన్నశ్రీ రూపొందించి బ్రోచర్ ను ఆవిష్కరించారు. బుధవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అధ్యాపకులతో వీసీ సమావేశమై బ్రోచర్ ను ఆవిష్కరించి వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ 2006 ఏప్రిల్ 22న ప్రారంభమైన ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, క్రమంగా అభివృద్ధి పథంలో పయనిస్తూ 20 వసంతాలను విజయవంతంగా పూర్తి చేసుకుంటదని తెలిపారు. ఏప్రిల్ 22న విశ్వ విద్యాలయం ఆవిర్భావ దినోత్సవంతో పాటు ధరిత్రి దినోత్సవం కూడా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో పంచభూతాలను ప్రతిబింబించే విధంగా 20 వసంతాల ఆవిర్భావ దినోత్సవాలను 20 రకాల థీమ్స్ తో రూపొందించామని అన్నారు. 20 రకాల కార్యక్రమాలకు 20 మంది కన్వీనర్లును ఏర్పాటు చేశామని, వారు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో పాటు అనుబంధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు విశ్వ విద్యాలయం 20 వసంతాల వేడుకల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 20 థీమ్స్ తో రూపొందించిన కార్యక్రమ వివరాలను వీసీ తెలియజేశారు. ఈ 20 థీమ్స్ తో రూపొందించిన ఈ కార్యక్రమాలు విశ్వ విద్యాలయంలో నేటి నుండి జరుగుతాయని తెలియజేశారు. విశ్వ విద్యాలయ 20 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాలను 20 రకాల థీమ్స్ తో సమష్టిగా జరుపుకుందామని, అందరూ వీటిలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.

### డా.బాబూ జగజీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి

## 25ఏళ్ళు అధ్యక్షుడు మడికి శ్రీరాములు



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 15:** డా. బాబూ జగజ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం అమలాపురం ప్రెస్ క్లబ్ లో మడికి శ్రీ రాములు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మా సంఘానికి సంబందించిన వార్తలు వ్రాసి సహకరించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ధన్యవాదములు తెలియజేసారు. ఇప్పటికి వరకు మా అసోసియేషన్ ద్వారా మాత్రమే సామాజిక సేవాకార్యక్రమాలు చేశామని, ప్రస్తుతం నేను "మడికి శ్రీరాములు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ స్థాపించానని, ఈ ఫౌండేషన్ ద్వారా, విద్యార్థిని, విద్యార్థులకు బుక్స్, స్కూల్ బ్యాగ్స్, స్టేషనరి బహుకరిస్తామని, మరియు ఉచిత ట్యూషన్స్, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్థామన్నారు. అలాగే పేదలకు ఆహారం మరియు నిత్యావసర సరకులు పంపిణీచేస్తామని, వృద్దులకు, అనాదలకు సహాయం చేస్తున్నామని మెడికల్ క్యాంప్స్, బ్లెడ్ డొనేషన్ క్యాంప్స్ నిరహిస్తామని ఈ సందర్భంగా మడికి శ్రీరాములు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.సి.సి మెంబెర్ యార్లగడ్డ రవీంద్ర, మడికి సత్యనారాయణ, తెన్నేటి రాజబాబు, నవుండ్రు లక్ష్మణరావు, కోరుకూరి కృపావరం, సీలి సాంసన్, నవుండ్రు వాడపల్లి, నేదునూరి వెంకటరెడ్డి, సవరపు ప్రసాద్, నేదునూరి ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా రెడ్డి సుబ్రహ్మణ్యం నియామకం

### - అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపిన రెడ్డి సుబ్రహ్మణ్యం



**కొత్తపేట (మనసులో మాట )ఏప్రిల్ 15 ..** తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీని పునర్వ్యవస్థీకరిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం తాజాగా కీలక నియామకాలు చేపట్టింది.ఇందులో భాగంగా పార్టీ సీనియర్ నాయకుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యం ని తెలుగుదేశం జాతీయ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

అదే సందర్భంగా పార్టీ నిర్మాణంలో కీలక మార్పులు చేస్తూ, యువ నాయకుడు నారా లోకేష్ ని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**నాలుగు దశాబ్దాల పైగా రాజకీయ అనుభవం**

రెడ్డి సుబ్రహ్మణ్యం గత నాలుగు దశాబ్దాలు పైగా పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహించారు.తెలుగుదేశం పార్టీలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా,పొలిట్ బ్యూరో సభ్యుడిగా అనేక పదవులు సమర్థవంతంగా నిర్వహించి,అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేతగా కార్యకర్తలకు అత్యంత సన్నిహితంగా మెలుగుతూ ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ ఆశీస్సులతో జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులై.

ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**ఇది పదవి కాదు, బాధ్యత**

పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. ఈ నియామకాన్ని ఒక పదవిగా కాకుండా, పార్టీ బలోపేతానికి నాకు అప్పగించిన గొప్ప బాధ్యతగా స్వీకరిస్తున్నాను అని ఆయన స్పష్టం చేశారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం**

నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, నారా లోకేష్ యువ నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడమే తన ముందున్న లక్ష్యమని తెలిపారు. కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని, శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పార్టీ బలోపేతానికి
# గ్రామ కమిటీలు కీలకం

కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 15.. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కమిటీల పాత్ర ఎంతో కీలకమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్పుమిల్లి గ్రామంలో గ్రామ కమిటీ రమణ స్వీకారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారాయణమూర్తి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కేవలం పైస్థాయి నాయకత్వంతో సాధ్యం కాదని, గ్రామ స్థాయి కార్యకర్తల కృషి ద్వారానే నిజమైన బలం ఏర్పడుతుందని తెలిపారు.సమావేశంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మేడిశెట్టి దుర్గారావు ఉపాధ్యక్షుడిగా రెడ్డి చిన్నారావు కార్యదర్శిగా యాళ్ళ సత్తిరాజు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ, గ్రామ కమిటీలు ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత కూడా గ్రామ కమిటీలదేనని తెలిపారు. కొత్తగా నియమితులైన అధ్యక్షుడు టేకుమూడి దుర్గారావు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువతను పార్టీ వైపు ఆకర్షించడం, గ్రామంలో ఐక్యతను పెంపొందించడం తన ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జి వనుము వీర బ్రహ్మం , దుగ్గుదుర్రు సహకార సంఘం అధ్యక్షుడు యాళ్ల తనిబాబు , మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణపలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ పర్వతారోహకుడు, ప్రపంచ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ అన్మిష్ వర్మ భూపతిరాజు ను
## అభినందించిన కలెక్టర్ నాగరాణి



భీమవరం,( మనసులో మాట) ఏప్రిల్ 15 : భీమవరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని బుధవారం అన్మిష్ వర్మ భూపతిరాజు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా, ఆమె శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, విశాఖపట్నంలో జన్మించిన అన్మిష్ వర్మ భూపతిరాజు తన అసాధారణమైన ధైర్యం, ఓర్పు మరియు క్రీడా నైపుణ్యంతో దేశానికి గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి పర్వతారోహణలో ఆయన సాధించిన విజయాలు విశేషమైనవని తెలిపారు. ఏడు అగ్నిపర్వత శిఖరాలను అత్యంత వేగంగా (92 రోజుల్లో) అధిరోహించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించడం గర్వకారణమన్నారు. ఇదే ఫీట్‌ను గతంలో 192 రోజుల్లో పూర్తి చేసినప్పటికీ, తన సొంత రికార్డును తానే తిరగరాసిన ఘనత ఆయనదేనని అభినందించారు. అదేవిధంగా, ఏడు శిఖరాలు మరియు ఏడు అగ్నిపర్వత శిఖరాలను పూర్తి చేసిన ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. ప్రస్తుతం ఎక్స్‌ప్లోరర్స్ గ్రాండ్ స్లామ్ సాధన దిశగా కృషి చేస్తున్నారని చెప్పారు. అన్మిష్ వర్మ భూపతిరాజు సాధించిన విజయాలు యువతకు స్ఫూర్తిదాయకమని, కృషి, పట్టుదలతో ఏ లక్ష్యమైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో లైన్స్ ఇంటర్నేషనల్ ఏరియా లీడర్ ఏపి డాక్టర్ సిహెచ్ కృష్ణంరాజు, భీమవరం ఫెమిన్ లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ బి.ఐశ్వర్య, లైన్ డాక్టర్ మహేష్ కుమార్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సోమరాజు వున్నారు.

# ఇరిగేషన్ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం



ఏలూరు, ఏప్రిల్, 15(మనసులో మాట).. జిల్లాల్లో 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' లో గ్రామాలలో చేపట్టవలసిన పనులకు సంబంధించి ప్రతిపాదనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి అన్నమయ్య జిల్లాలో అమలు జరుగుతున్న 'జలధార' కార్యక్రమం రీతిలో జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు గ్రామాలలో నీటి వనరులలో మిగులు, లోటు నీటి నిల్వలపై చేపట్టవలసిన పనులకు సంబంధించి ప్రతిపాదనల గురించి కలెక్టర్ ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించగా ఏ ఒక్కరూ సరైన సమాధానం చెప్పలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కరువు పరిస్థితులు లేకుండా ఉండేలా నీటి పరిరక్షణ కోసం 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, అటువంటి కార్యక్రమం అమలులో అధికారుల నిర్లక్ష్యం సహించరాని దన్నారు. జలధార కార్యక్రమం ద్వారా జిల్లాలోని గ్రామంలో నీటి సంరక్షణ పనులకు సంబంధించి సవివరమైన ప్రతిపాదనలను సాయంత్రం నాటికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. వీటితో పాటు ఓ అండ్ ఎం పనులకు సంబంధించి ప్రతిపాదనలు కూడా వెంటనే సమర్పించాలన్నారు. డికెన్స్ ఫార్ములాపై అవగాహన లేని జలవన రుల శాఖ ఇంజినీర్లు: వర్షపు నీటి పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గరిష్ట నీటి విడుదల అంచనా ను లెక్కించడానికి ఉపయోగించే 'డికెన్స్ ఫార్ములా ' గురించి జలవనరుల శాఖ ఇంజనీర్లను కలెక్టర్ ప్రశ్నించగా, ఒక్కరు కూడా సరైన సమాధానం చెప్పలేకపోయారు. చేసే పనిమీద సరైన అవగాహన లేకపోవడం సరైన పద్ధతి కాదని, చేసే పనిమీద పూర్తి అవగాహన కలిగి ఇచ్చిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేలా పనితీరును మెరుగుపరచుకోవాలని ఇంజనీర్లకు కలెక్టర్ హితవు పలికారు.

# ఈనెల 17న భీమవరం బ్రిడ్జికు పవన్ కళ్యాణ్ చే శంకుస్థాపన

### 14 ఏళ్ల నిరీక్షణకు మోక్షం కలిగింది - రూ 22 కోట్లతో రెండు బ్రిడ్జిలు, ఒక సీసీ రోడ్డుకు శంకుస్థాపన - ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం,( మనసులో మాట) ఏప్రిల్ 15 : ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న యనమదుర్రు బ్రిడ్జిలకు మోక్షం కలిగిందని, ఈనెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం వారి కార్యాలయంలో మాట్లాడారు. 14 ఏళ్ల నిరీక్షణకు మోక్షం కలిగిందని, రూ 7 కోట్లతో గొల్లవాని తిప్ప బ్రిడ్జి, రూ 20 కోట్ల భీమవరం బ్రిడ్జి లకు అప్రోచ్ వేయడానికి ఈనెల 17న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని అన్నారు. అదే విధంగా డిఎన్నార్ కళాశాల వద్ద రూ 2 కోట్లతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డును కూడా వర్చువల్ గా పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ మహోత్తర కార్యక్రమానికి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

# త్రాగునీటి ఎద్దడి రానివ్వం - ప్రత్యేక అధికారి అశోక్




కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 15.. వేసవి కాలంలో గ్రామ ప్రజలకు త్రాగునీటి కొరత రానివ్వమని పెదలంక పంచాయతీ ప్రత్యేక అధికారి విత్తనాల అశోక్ తెలిపారు. గురువారం మండలం లోని పెదలంక గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షత వహించగా ప్రత్యేక అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు త్రాగునీటి ఎద్దడి పై ప్రత్యేక అధికారి అశోక్ కు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అశోక్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలోని బోర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లను పరిశీలించి మరమ్మత్తులు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. పనికిరాని మోటార్లను సరిచేయడం, నీటి వనరులను శుభ్రపరచడం వంటి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అవసరమైన చోట్ల తాగునీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర నీటి సరఫరా జరిగేలా పంచాయతీ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రజలు తాగునీటిని వృథా చేయకుండా సంరక్షించుకోవాలని, సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీకి తెలియజేయాలని అశోక్ సూచించారు. వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా చేయడం పంచాయతీ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పలువురు ఉపాధి కూలీలు పూర్తిస్థాయిలో పనులు కల్పించాలని కోరగా దీనిపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాలరాజు కోలంక పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కూటమి నాయకులు చిరపురి సత్యనారాయణరాజు నిమ్మకాయల రాంబాబు ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన కేజీబీవీ విద్యార్థినిలు

### - అభినందించిన జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు

కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 15.. కోటనందూరు మండలం, అల్లిపూడి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఇంటర్ విద్యార్థినిలు జిల్లా స్థాయిలో నాలుగు ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జి రాజేశ్వరి మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో 34 మంది ద్వితీయ సంవత్సరంలో 35 మంది పరీక్షలు వ్రాయగా 100% ఉత్తీర్ణత సాధించారని మరియు జిల్లాస్థాయి కేజీబీవీ పరిధిలో ఇంటర్ మొదటి సంవత్సరం సంబంధించి కాలేజీ ఫస్ట్ ర్యాంక్ శివకోటి ప్రశాంతి 483/500 మరియు జిల్లా మొదటి ర్యాంకు, కాలేజీ సెకండ్ ర్యాంక్ పలివెల హసంతి 474/500 మరియు జిల్లా సెకండ్ ర్యాంక్, కాలేజీ థర్డ్ ర్యాంక్ ఎమ్మిలి నవ్య 469/500 మరియు జిల్లా థర్డ్ ర్యాంక్,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పులి బుజ్జి 952/1000 కాలేజీ మొదటి ర్యాంకు కాలేజీ మొదట మరియు జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు, బంగారు మాధవి 939/1000 కాలేజీ రెండవ ర్యాంకు, కాలేజీ మూడవ ర్యాంకు పీతల లక్ష్మీకాంతం 934/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ,జి రాజేశ్వరి తెలియజేశారు ప్రిన్సిపాల్ ను, విద్యార్థులను, అధ్యాపకులను ఎస్ పి డి శ్రీనివాసరావు, సెక్రటరీ దేవానంద రెడ్డి, డీఈవో పిల్లి రమేష్, ఆర్ జె డి నాగమణి, జి సి డి ఓ ఉమామహేశ్వరి మరియు తల్లిదండ్రులు అభినందించినట్లు తెలియజేస్తూ ప్రతిరోజు విజయ పదం టెస్టులు నిర్వహించడం వలన ఈ విజయాన్ని అందుకున్నట్లు తెలియజేశారు



### మత్స్యకారులకు వేట నిషేధ కాల పరిహారం

## తక్షణమే అందించాలి

**- సిపిఎం డిమాండ్**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** మత్స్యకారులకు వేట నిషేధ కాల పరిహారం తక్షణమే అందించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం సాయంత్రం సిపిఎం నగర కమిటీ సమావేశం కె. సత్తిరాజు అధ్యక్షతన సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు సుమారు 61 రోజులపాటు మత్స్య సంపద వేట పై నిషేధం కొనసాగుతుందని అందరికీ తెలుసన్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాలు వచ్చేవరకు కనీసం లబ్ధిదారుల జాబితా కూడా మత్స్యశాఖ అధికారులు తయారు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే జాబితాల తయారీలోనే జాప్యం జరుగుతుంటే లబ్ధిదారులకు పరిహారం ఎప్పుడు అందుతుందని ప్రశ్నించారు. అదేవిధంగా జాబితాల తయారీలో కూడా అనేకమంది అర్హులైన మత్స్యకారులు తొలగించబడుతూ ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే జాబితా సిద్ధం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మత్స్య సంపద వేటపై ఆధారపడి జీవనం సాగించే కుటుంబాలకు ఈ రెండు నెలలకుగాను 20 వేల రూపాయల నగదు తో పాటు నిత్యావసర సరుకులు కూడా అందించాలని కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, డి.ప్రసాద్, కె.నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 15:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గాడిమొగ పంచాయతీ గోపాలపురంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ అసోసియేషన్ కన్వీనర్ నల్లి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను బాలకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లి ఈశ్వరరావు, గంగాధరరావు, దడాల శ్రీనివాసరావు, నల్లి అనంతలక్ష్మి, పాము గోపమ్మ, ఇసుకపట్ల నాగమణి, మోర్త నూకలక్ష్మి, ఏ.గోపి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ని కలిసిన వైసీపీ నేతలు

**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 15..** వైసీపీ రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ గా నియమించబడ్డ ముమ్మిడివరం కు చెందిన కోన వెంకట శ్రీనివాసరావు తాడేపల్లి లో వైసీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి కార్యాలయంలో కలిశారు. వైసీపీ రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ కోన వెంకట శ్రీనివాసరావు జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కేడర్ కి వెన్నుదన్నుగా ఉండాలని, పార్టీ నిర్మాణంలో లీగల్ సెల్ పాత్ర ముఖ్యమైనదని తెలియజేశారని. శ్రీనివాసరావు తెలిపారు.శ్రీనివాసరావు తోపాటు రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి , స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కాశి బాల ముని కుమారి , టౌన్ ప్రెసిడెంట్ బొంతు సత్య శ్రీనివాస్ ముమ్మిడివరం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కోన వెంకట అఖిలేశ్వర రెడ్డి, పార్టీ నాయకులు జంగారెడ్డి రమేష్,పినిపే రవికుమార్ తదితరులు ఉన్నారు .

# నేటి నుండి స్వీయ జనగణన

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15 ..** కాకినాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో డిజిటల్ విధానంలో ఇండ్ల జాబితా డేటా సేకరణ గురువారం నుంచి ఈనెల30వ తేదీ వరకు జరుగుతుందని,ప్రజలు తమ మొబైల్ ద్వారా సమాచారం అందించి సహకరించాలని కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ విజ్ఞప్తి చేసారు.కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భారత దేశము 2027 జనాభా గణనను అత్యంత ప్రతిష్టాత్మకముగా చేపట్టింది. ఇది రెండు దశలలో జరుగుతుంది. మొదటిది ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన. ఈ ప్రక్రియ 30 రోజులలో అనగా మే 1 వ తేది నుండి 30 వ తేది వరకు జరుగును. రెండవది జనభా గణన. ఈ ప్రక్రియ 2027 ఫిబ్రవరి 9 వ తేది నుంచి 28వ తేది వరకు జరుగు తుందన్నారు.మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన పై సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. ఇది డిజిటల్ విధానము ద్వార జరుగున్న మొట్ట మొదటి డేటా సేకరణ. ఎన్యూమరేటర్స్ తమ సొంత స్మార్ట్ ఫోన్ లలో ప్రత్యేక మొబైల్ అప్లికేషన్స్ ఉపయోగించి ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన సంబందించిన డేటాను సేకరిస్తారు.దీనికి అదనముగా ప్రజలు స్వీయ గణన ప్రక్రియనందు నమోదు చేసుకొనుటకు ఏప్రియల్ 16 నుండి 30 వరకు అవకాశం కలదు. స్వీయ గణన నమోదుకు https: //se.census.gov.in పోర్టల్ నందు సమాచారము సమర్పించవలెను. పోర్టల్ నందు



ఇళ్ల జాబితా ప్రశ్నలన్నింటికి వివరాలు పూర్తి చేసిన తరువాత సరిచూసుకుని చూసుకొని సబ్మిట్ చేయవలెను. తదుపరి ఎస్ సి ఐడి జనరేట్ అవుతుంది.సెన్సెస్ సిబ్బంది వచ్చినప్పుడు ఎస్ సి ఐ డి వారికి తెలియజేయాలన్నారు. ఎస్ సి ఐ డి గణన ద్వార సమర్పించిన సమాచారమును సెన్సస్ సిబ్బంది సమగ్రంగా పరిశీలించిన తదుపరి ధ్రువీకరించ బడుతుంది. ఈ విధానం ద్వారా ప్రజలు సులభంగా, వేగంగా తమ వివరాలను సమర్పించగలరు. స్వీయ గణన చేసుకొను విధానమును తెలియజేయు పోస్టర్స్ ను ఇందుతో జతపరచబడినది.

ప్రతి పౌరుడు 2026 ఏప్రిల్ 16 వ తేది నుండి 30 వ తేది వరకు జరుగు ఈ స్వీయ గణన నందు చురుకుగా పాల్గొని స్వీయ గణన అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగాను కోరారు.

**జనగణన 2027**

సెల్ఫ్-ఎన్యూమరేషన్ మొబైల్లో స్టెప్-బై-స్టెప్ ప్రాసెస్.ఇంట్లో కూర్చునే మీ 'ఇంటి' వివరాలు నమోదు చేయండి.దేశంలో మొట్టమొదటి డిజిటల్ జనగణన (జవఅంబం 2027) ప్రక్రియ నమోదు ప్రక్రియ : స్టెప్-బై-స్టెప్ గైడ్.. https://se.census.gov.in పోర్టల్ ను సందర్శించండి. మీ రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతాన్ని ఎంచుకుని, క్యాప్చా కోడ్ను ఎంటర్ చేయండి.కుటుంబ యజమాని పేరు ఇంటి పెద్ద పేరును నమోదు చేయండి. మొబైల్ నంబర్ ఒక కుటుంబానికి ఒక మొబైల్ నంబర్ మాత్రమే వాడాలి.మీకు నచ్చిన భాషను ఎంచుకోండి.మీ మొబైల్ నంబర్కు వచ్చే ఓటిపిని ఎంటర్ చేసి వెరిఫై చేయండి.మీ జిల్లా, పిన్ కోడ్, గ్రామం, పట్టణం వివరాలు ఇవ్వండి. రెడ్ మార్కర్ను ఖచ్చితంగా మీ ఇల్లు ఉన్నచోటుకి డ్రాగ్ చేయండి. ఇళ్ల జాబితా ప్రశ్నలన్నింటినీ పూర్తి చేయండి. వివరాలు ఎంటర్ చేశాక ప్రియూ చేయండి. ఫైనల్ సబ్మిట్ చేయండి. హెచ్ అక్షరంతో మొదలయ్యే 11 అంకెల విశిష్ట ఎస్ సి ఐడి జనరేట్ అవుతుంది.గణాంక సిబ్బంది (ఏనుమిరేటర్ ) వచ్చినప్పుడు ఏం చేయాలి..?

సెన్సస్ సిబ్బంది వచ్చినప్పుడు, ఎస్ సి ఐ డి ఏ వారికి చూపించాలి.వారు ఐ డి నమోదు చేసినప్పుడు డేటా మ్యాచ్ అయితే,గణన పూర్తి అయినట్లు..

# సిఐటియు 17వ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయండి

**- నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15 ..** సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహాసభల ప్రారంభ సూచికగా కాకినాడ నగరంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మధ్య గేటు వద్ద ఉన్న సిఐటియు స్థూపం దగ్గర జండా ఆవిష్కరణను సిఐటియు సీనియర్ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ చేపట్టారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ సిఐటియు 17 వ రాష్ట్ర మహాసభలు ఈనెల 17,18,19 తేదీలలో నంద్యాలలో జరుగుచున్నవి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలో కార్మిక వర్గం



ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరుగుతుందని భవిష్యత్తులో కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి పోరాటాలు జరిపే దానికోసం నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు కార్మిక సంఘం కార్మికుల పక్షాన నికరంగా నిలబడి పోరాటం చేసేటటువంటి ఏకైక సంఘం సిఐటియు యూనియన్ అని అన్నారు. ఈ మహాసభలలో గత మూడేళ్ల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తులో పోరాటాలను దిశా నిర్దేశం చేసుకునే దానికోసం ఈ మహాసభలు వేదికగా నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మెస్ ఆర్ యు నాయకులు అప్పారావు, టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు వాలిశెట్టి శ్రీను, శానిటేషన్ యూనియన్ నాయకులు కృష్ణవేణి, తలుపులమ్మ, సెక్యూరిటీ యూనియన్ నాయకులు ధర్మ, భాగ్యలక్ష్మి, సోమరాజు, కే దుర్గ, కే గంగ, పి లక్ష్మి, టీ రాణి పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 19న ఉచిత వైద్య శిబిరం

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15 ..** ప్రజా ఆరోగ్య శ్రేయస్సును ప్రధాన లక్ష్యంగా తీసుకుని లయన్స్ క్లబ్ కాకినాడ మెంటార్ బాదం బాలకృష్ణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. స్థానిక లయన్స్ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19న స్థానిక రామారావు పేటలో లయన్స్ క్లబ్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న మెడికల్ క్యాంపుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా సేవలు అందించనున్నారు. ముఖ్యంగా సుప్రసిద్ధ డాక్టర్లు, పైడా రామకృష్ణ, సత్తి చంద్రరెడ్డి, రావుల మెహర్ తేజ, గురాల సుజయ్, భీమశంకర్,



మెట్రో వెంకటేష్, ఆనంద్, శాస్త్రి, దామోదర్ తదితరులు తమ సేవలను అందించనున్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, డెంటల్, కంటి, చెవి, ముక్కు,గొంతు, చర్మ, గైనకాలజీ తదితర విభాగాల్లో నిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స సూచనలు ఇవ్వనున్నారు. రోగులకు అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేయనున్నారు. అలాగే ఎంపికైన రోగులకు ఉచిత శస్త్రచికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అడ్వైజర్ జయిల్ జగన్నాథ్ రావు, ప్రాజెక్ట్ చైర్మన్ మోహన్ కుమార్, మెడికల్ వాలంటీర్ వెంకట రమణ, కోఆర్డినేటర్ సునాథ్, రాము సుబ్బారావు, పెద్దిరెడ్డి కృష్ణమూర్తి, సీమకురి గౌతమ్, పెరుమాళ్ల రాజా తదితరులు పాల్గొననున్నారు.



## ఉద్గళా సుబ్బారావుకు అవార్డు లభించడం

# అభినందనీయం

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** సామాజిక వేత్త పెదపాటి ఉద్గళా సుబ్బారావుకు పిలాంత్రోపిక్ సొసైటీ, పాన్ ఇండియన్ సాహితి కల్చరల్ సంయుక్త ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ పురస్కారం లభించడం పట్ల మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. స్థానిక జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రాంగణంలో వైస్ ఛాన్సర్ సి ఎస్ ఆర్ కె ప్రసాద్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారని అన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న ఉద్గళా సుబ్బారావుకు పురష్కారం లభించిందని అడబాల తెలిపారు.

## షా హస్తే హుస్సేన్ ను పరామర్శించిన మాజీ చైర్ పర్సన్ రాణి...



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 15..** జిల్లా వైసిపి మైనార్టీ సెల్ కార్యదర్శి షా హస్తే హుస్సేన్ తండ్రి అబ్బాస్ హుస్సేన్ ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని కుటుంబాన్నీ మండపేట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పతివాడ నూకదుర్గ రాణి బుధవారం పరామర్శించారు.ఆయన కుటుంబానికి ఆ అల్లా మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా , మండపేట వైసిపి టౌన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ గౌస్, మైనార్టీ నాయకులు షేక్ బాబు సాబ్, మహమ్మద్ ఉమర్, షేక్ అరీఫ్, మాజీ కౌన్సిలర్ మొండి మురళి భవాని , వైసిస్ వైఎస్ఆర్సిపి నాయకులు సాధనాల శివ భగవాన్ లు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కడలి హై స్కూల్ ప్లస్ విద్యార్థులు ప్రతిభ




**రాజోలు ఏప్రిల్ 15 మనసులోమాట:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కడలి గ్రామంలో ఉన్న శ్రీమతి కాదాంబరి సుందరమ్మ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్లస్ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ ప్రతిభను కనబరిచారని ప్రధానోపాధ్యాయుడు కడలి వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో ఆకుమర్తి మేరి గ్రేస్ 1000/942 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కడలి బాల సత్య శ్రీ 470/398 మార్కులు, ప్రథమ సంవత్సరం బైపీసీలో రాపాక లావణ్య 455/422 మార్కులు సాధించారు. వీరిని పాఠశాల సిబ్బంది, విద్య కమిటీ చైర్మన్ వడ్లమూడి ప్రకాష్ తదితరులు అభినందించారు.

## రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటు) గా నియమితులైన వాసంశెట్టి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 15:** వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, వైఎస్ఆర్సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ సిఫార్సు మేరకు తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వాసంశెట్టి గంగాధర రావు రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటు)"గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు వెలువరించింది. వాసంశెట్టి గంగాధర రావు వైఎస్ఆర్సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్మీడియేట్ లో శ్రీ రవి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### - ఎంపీసీ, బైపిసిలలో రాష్ట్రస్థాయిలో తృతీయ ర్యాంకులు



**తాళ్ళరేవు (మనసులో మాట) ఏప్రిల్ 15:** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సుంకరపాలెం శ్రీ రవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాల చరిత్రలో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తృతీయ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ పెద్దిరెడ్డి రవికుమార్ , ప్రిన్సిపాల్ పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు బృందం ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఉమామహేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి తక్కువ ఫీజులతో పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తున్నామని తెలిపారు. తమ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ చాటుతున్నారని వెల్లడించారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఎంపీసీ విభాగం నుండి శీలం కుసుమ 470 మార్కులకు 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం, అలాగే జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించిందన్నారు. అదేవిధంగా బైపిసి విభాగం నుండి ఖగ్గా వెంకట రసజ్ఞ 455 మార్కులకు గాను 451 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. సీఈసీ విభాగం నుండి కముజు మహాలక్ష్మి దేవి 500 మార్కులకి గాను 478 మార్కులు తో కళాశాల మొదటి స్థానంలో నిలిచింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగం నుండి సలాది వెంకట సాయి లక్ష్మి 1000 మార్కులకు గాను 990 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. బైపీసీ విభాగంలో చెటగళ్ళ కిన్నెర 1000 మార్కులకి గాను 985మార్కులతో రాష్ట్రస్థాయిలో 9వ స్థానంలో నిలిచిందన్నారు. సీఈసీ నుండి ఉరదాల సిరివెన్నెల 1000 మార్పులకి గాను 968 మార్కులతో కాలేజీ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. 85% విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. అన్ని గ్రూపుల నుండి జిల్లా, నియోజకవర్గం స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

# 22వ రోజుకు జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహారదీక్ష

### - నేటికీ అందని ఫిబ్రవరి నెల జీతం - కార్తికేయ యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని సిఐటియు డిమాండ్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మరియు రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద మార్చి 25 వ తేది న ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 22వ రోజైన బుధవారం కూడా నిర్వహించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిజిహెచ్ అధికారులు చెప్పినా, కార్మిక శాఖ అధికారులు ఆదేశించినా కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం స్పందించడం లేదంటే వారి నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. యాజమాన్యం దిగి వచ్చేవరకు ఆందోళన కొనసాగుతుందన్నారు. సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం ఒక్కో సెక్యూరిటీ గార్డ్ నెల జీతం లో సుమారు 2300 రూపాయలు కాజేస్తున్నారని విమర్శించారు. గత చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు పూర్తిగా రద్దు చేసారన్నారు. దీనిపై విచారించి కార్మికులకు న్యాయం చేయాల్సిన జిజిహెచ్ అధికారులు పట్టించుకోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా సెక్యూరిటీ కాంట్రాక్ట్ యాజమాన్యం కూడా కార్మిక శాఖ ఆదేశాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి నేటికీ ఫిబ్రవరి నెల జీతం జమ చేయలేదన్నారు. 22 వ రోజు దీక్షల్లో సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె.భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, ఎస్. శివగంగ లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో , సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ,అప్పన్న, బాలరాజు శ్రీనివాస్, సోమరాజు తలుపులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భరద్వాజ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15 ..** కాకినాడ లోని భరద్వాజ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామారావుపేట సుబ్బయ్య హోటల్ జంక్షన్ వద్ద ఉన్న శ్రీ ఇంద్రగంటి శ్రీనివాసరావు స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యులు సంఘ అధ్యక్షులు డాక్టర్ ఐ.వి. రావు బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా గత మూడు సంవత్సరాలు గా ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తూ అనేక మందికి దాహార్తిని తీర్చగలిగామని అన్నారు . ఈసారి 45 రోజులు పాటు ఈ చలివేంద్రాన్ని నిర్వహించ దలిచామని చెప్పారు. నిత్యము రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మందికి మంచినీరు తోపాటు మజ్జిగ కూడా పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. ప్రతిరోజు ఒకరి పేరు మీద ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సంఘ కార్యదర్శి మంజులూరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలలో భరద్వాజ సేవా సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను అందరు సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు .విద్య ,వైద్య, ఆరోగ్య కార్యక్రమాలతో పాటు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రగంటి శ్రీనివాసరావు, వి ఎస్ మురళి ,డి భాస్కర్ ,అయ్యగారి వెంకటేష్, కె వి ఎస్ సీతారామ్ ,డాక్టర్ వాడ్రేవు రవి, రంగాభట్ల శ్రీనివాస్ ,కందాలం రవి, వడ్డాది మూర్తి ,ఇంద్రగంటి నాగేశ్వరి ,వై సుబ్రహ్మణ్యం, మండలిక శాస్త్రి, నల్లమిల్లి సత్తిరెడ్డి తో పాటు పరుగులు పాల్గొన్నారు.




## రోడ్ల మీదే ధాన్యం ఆరబోత

నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 15.. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం కల్దరి గ్రామ సమీప ప్రాంతంలో పాలు చోట్ల రహదారి మీద ధాన్యం ఆరబోత చేస్తున్నారు.రబీ పంట చేతికొచ్చింది. కొనుగోలు చెయ్యాలంటే తేమ లేకుండా ఆరబెట్టాలి. ఐతే కొంత మంది రైతులకు కల్లాలు అందుబాటులో లేకపోవడంతో రోడ్ల మీదే ధాన్యం ఆరబెడుతున్నారు. దీనివల్ల ఆ రహదారి నిత్యం వాహన దారులు తిరుగుతుండటంతో ట్రాఫిక్ జామ్ అవుతుందని,ప్రయాణం ఇబ్బంది అవుతంది అని పలువురు వాహన దారులు, ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులను,అధికారులను వాహన దారులు ప్రయాణికులు కోరుతున్నారు.

## నిర్మాణ కార్మికులకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి



మండపేట (మనసులో మాట )ఏప్రిల్ 15.. మండపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల పరిధిలోని భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులు వెంటనే ఆధార్ సీడింగ్ చేయించుకోవాలని మండపేట సహాయ కార్మిక అధికారి కాశి శివ నాగ మల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.

నమోదైన కార్మికులు తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను మండపేట గోల్డ్ మార్కెట్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆధార్ సీడింగ్ చేయించుకోని పక్షంలో శాఖ అందించే సంక్షేమ పథకాలకు అనర్హులవుతారని స్పష్టం చేశారు. 1 మార్చి 2026 నుంచి ప్రసూతి సహాయం, వివాహ కానుక, సహజ మరణ సహాయం, మట్టిఖర్చుల సహాయం బోర్డులో నమోదైన కార్మికులకు అందనున్నాయన్నారు. అయితే సకాలంలో సభ్యత్వ రెన్యువల్ చేసుకున్నవారికి మాత్రమే ఈ ప్రయోజనాలు వర్తిస్తాయని మండపేట సహాయ కార్మిక అధికారి కాశి శివ నాగ మల్లేశ్వర రావు తెలిపారు. పాత సభ్యులు రెన్యువల్ కోసం రూ60/- మెయిల్ ట్రాన్స్‌ఫర్ ద్వారా చెల్లించాలి.కొత్తగా నమోదు చేసుకునే కార్మికులు ఫారం ౹౹౹౹౹ పూర్తి చేసి, రూ 110/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మెయిల్ ట్రాన్స్‌ఫర్ చేసి, చలానాతో పాటు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, అనుబంధం జిరాక్స్‌లను దరఖాస్తుకు జతచేసి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ప్రతి కార్మికుడు ఈ-శ్రమ్ కార్డు తప్పనిసరిగా పొందాలని, 40 ఏళ్ల పైబడిన కార్మికులు పి ఎం ఎస్ వై ఎం పెన్షన్ పథకంలో చేరాలని ఆయన సూచించారు.

## జ్యోతుల నెహ్రూ కి అభినందనలు తెలిపిన క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్



గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 15: జగ్గంపేట ఎమ్మెల్యే మరియు టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కు పోలిట్ బ్యూరో సభ్యులుగా నియమితులైన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన గండేపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్. ఆయనతోపాటు గండేపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే నెహ్రూకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య భాగ్యం

### - గర్భిణులు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ

ఎటపాక( మనసులో మాట) ఏప్రిల్ 15: పోలవరం జిల్లా ఎటపాక మండలం నందిగామ అంగన్వాడీ కేంద్రంలో ఐడిపివో అరుణ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పావని ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ ఈనెల 9న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 23 వరకు కొనసాగుతాయని, చిన్నారుల పౌష్టి కాహారంపై ప్రత్యేక శ్రద్ధను వహిస్తూ అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఇంటింటికీ వివరించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలోని అన్నీ అంగన్‌వాడీ కేంద్రా ల్లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు పలు సూచనలు అంగన్వాడీ కేంద్రంగా




అందివ్వనున్నారు అని అన్నారు. మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, విశ్రాంతి నియమాలు, ఇతర అంశాలను విశదీకరించారు. బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలు, వివిధ ఆట వస్తువులతో పిల్లలకు అవగాహన కల్పించారు. చిన్నా రులు శారీరక, మానసిక ఇబ్బందులు లేకుండా ఎదిగేందుకు వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఏడాది వయస్సు దాటిన నుంచి చిన్నారులకు ఎటువంటి పౌష్టికాహారం అందించాలని, టీకాలు, ఇతర ఆరోగ్య సంరక్షణ చర్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్యాకెట్లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించవద్దన్నారు. తీసుకోవాలని, జంక్ ఫుడ్స్‌కు వ్యాయామంతో పాటు ఆటలు అలవాటు చేయాలన్నారు. అనంతరం పౌష్టికాహారం తయారు చేసే విధానం వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులతో మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతా ద్వారా ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి

### - మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఇద్దరికీ చెక్కులు అందజేత

గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 15: బ్యాంక్ ఖాతా ద్వారా ప్రధానమంత్రి యువజన సంక్షేమ పథకం ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా ఉంటుందని యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం రమేష్ అన్నారు. స్థానిక రామాలయం వద్ద గ్రామానికి చెందిన ఎస్ కే నాగూర్ మృతి చెందడం తో అతని భార్య షేక్ నూర్జహాన్ నామినీ ఉండటం వల్ల ఆమెకు రెండు



లక్షల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా యల్లమిల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్ కళ్యాణ్ మృతి చెందడం తో అతని తల్లి సదా నామినీ ఉండటం వల్ల ఆమె తండ్రి కి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరగడం, ఎక్కువ శాతం మృతి చెందుతున్నారని, మృతి చెందిన వ్యక్తిని తీసుకురాలేనిప్పటికీ,వారి కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ వారి వారి బ్యాంకు ఖాతాలను సక్రంగా మెయింటింగ్ చేసుకుంటూ, ప్రతి సంవత్సరం 20 రూపాయలు మాత్రమే కట్టుకుంటే రెండు లక్షల రూపాయలు కుటుంబానికి అందగా ఉంటాయని తెలిపారు. మీతో పాటు మీ చుట్టుపక్కల ఉన్న వారితో ఇటువంటి విషయాలు తెలియపరచి మూడు రకాలుగా ఇన్సూరెన్స్ లు తక్కువ స్వల్ప నగదుతో ఇన్సూరెన్స్ ను కట్టుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ బాలాజీ శ్రీను, విఓఏ వల్లూరి పద్మ, తదితరులు ఉన్నారు.

# గిరిజన ఖనిజ సంపద లూటీపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి

### సీపీఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ - మట్ల వాణిశ్రీ

రంపచోడవరం (మనసులో మాట) ఏప్రిల్ 15.. రంపచోడవరం మండలం బోలగొండ పంచాయతీ చుప్పరిపాలెంలో గిరిజనుల పేరుతో జరుగుతున్న గ్రానైట్ మాఫియా దోపిడీని సీపీఎం తీవ్రంగా ఖండిస్తోంది. చట్టం గిరిజనులకు ఇచ్చిన హక్కులను అడ్డం పెట్టుకుని, మైదాన ప్రాంతానికి చెందిన బడా పెట్టుబడిదారులు, స్థానికేతర అధికార పార్టీ ఎమ్మెల్యే, తన అనుసార్లు కోట్లాది రూపాయల ఖనిజ సంపదను కొల్లగొట్టడం గిరిజన ద్రోహం అని, ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే శిరీష స్పందించాలని సీపీఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన చట్టాల ఉల్లంఘన జరుగుతుంది.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకే సర్వహక్కులు ఉండాలని చట్టాలు చెబుతుంటే, చుప్పరిపాలెంలో గిరిజనులను కేవలం బినామీలు గా వాడుకుని బయటి వ్యక్తులు లాభాలు గడిస్తున్నారు. 2011 నుండి 2031 వరకు లీజు పొందిన 'గిరిజన క్వారీ వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ' ముసుగులో జరుగుతున్న ఈ దోపిడీపై తక్షణమే విచారణ జరపాలి. అభివృద్ధి శూన్యం మోసం



ప్రత్యక్షంగా ఉందన్నారు.గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, ఉమ్మడి ఖాతాలో నగదు జమ చేస్తామని నమ్మబలికిన నిర్వాహకులు, గత 15 ఏళ్లుగా ఒక్క పైసా కూడా గ్రామానికి ఖర్చు చేయలేదు. రోడ్లు, తాగునీరు, పాఠశాలల అభివృద్ధి ఊసే లేదు. ఇది గిరిజన ప్రజలను నిలువునా వంచించడమే. ఇప్పటివరకు ఆదాయం ఎంత వచ్చింది ఆ గ్రామానికి ఎంత ఖర్చు చేశారు బహిర్గతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.విశాఖపట్నం, చెన్నై వంటి నగరాలకు కోట్లాది రూపాయల విలువైన గ్రానైట్ తరలిపోతున్నా, ప్రభుత్వానికి రావలసిన రాయల్టీ మరియు ఆదాయం సక్రమంగా అందుతుందో లేదో మైనింగ్ అధికారులు సమాధానం చెప్పాలి. అధికారుల మౌనం ఉంటే పలు అనుమానాలు ప్రజలకు కల్గుతున్నాయన్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా ఐటీడీఏ (ఐ టీ డి ఏ ) పీవో , జిల్లా కలెక్టర్ రెవిన్యూ యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నిస్తున్నాం. తహసీల్దార్ ప్రకటనలు కేవలం మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. వెంటనే చుప్పరిపాలెం గ్రానైట్ క్వారీ పనులను నిలిపివేసి, ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని, సొసైటీ పేరుతో జరిగిన లావాదేవీలన్నీ బహిర్గతం చేయాలి. గిరిజనులకు రావలసిన వాటాను వడ్డీతో సహా చెల్లించాలి. 1/70 చట్టాన్ని, పీసా ( పేసా ) చట్టాన్ని తుంగలో తొక్కిన నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గిరిజన సంపదను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద అధికారులు మీద ఉన్నదని కోరారు.



ముదురుపోతున్న

# పెళ్లికాని ప్రసాద్‌లు

## - ఆందోళన లో తల్లిదండ్రులు

**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 15..** అమ్మాయికి అన్ని పనులూ వచ్చా.. అనే ప్రశ్న బదులు.. అబ్బాయి ఉద్యోగం ఏంటి అనే క్వశ్చన్ బాగా వినిపిస్తోంది. అమ్మాయి అణుకువ ఉంటుందా .. అని ఆరా తీయడం బదులు.. అబ్బాయి బుద్ధిమంతుడా కాదా అన్న ఎంక్వైరీలు మొదలయ్యాయి. కట్నం ఎంత ఇస్తారు.. అన్న మాట కంటే . కట్నం ఇవ్వకపోయినా పర్లేదు అన్న అభిప్రాయాలు ఎక్కువయ్యాయి.ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పురుష పుంగవులకు వివాహ రేఖలు కనిపించడం లేదు. 30 దాటినా పెళ్లి కాని వారి మగవారి సంఖ్య రానురాను పెరుగుతోంది.

ఈ జిల్లాల్లో పెళ్లి కాని ప్రసాదులు పెరుగుతున్నారు. ఇదివరకు అబ్బాయి ఓకే అంటే అమ్మాయి తరఫు వారు హమ్మయ్య అంటూ గెంతులు వేసే వారు. కానీ ఇప్పుడు ఓకే చెప్పే అధికారం పూర్తిగా అమ్మాయి తరఫు వారికే మళ్లిపోయినట్టు ఉంది. ఫలితంగా వయసు ముదురుతున్నా పెళ్లి కాక ఎంతో మంది యువకులు మిగిలిపోతున్నారు. ఒకప్పటిలా తల్లిదండ్రులు చూపించిన వరుడితో తలవంచుకుని తాళి కట్టించుకునే అమ్మాయిలు ఇప్పుడు తక్కువైపోయారు. అబ్బాయిలు రాజీ పడుతున్నా అమ్మాయిలు నో అంటున్నారు.

**పెరిగిన అడ్డుగోడలు:**

ప్రస్తుతం ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. పెళ్లి చేసుకోబోయే అబ్బాయి ఫలానా విధంగా ఉండాలని అమ్మాయిలు చాలా ఎక్కువ అంచనాలు పెట్టుకుంటున్నారు. సంపాదన ఒక్కటే చూడకుండా ప్రొఫెషన్‌ను కూడా గమనిస్తున్నారు. తక్కువ సంపాదన ఉన్న ప్రైవేటు ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్న వాళ్లకి తక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. పెద్ద స్థాయిలో జీతాలు ఉండి ఒత్తిడిని ఎదుర్కొనే ఉద్యోగాల సంబంధాలను కూడా వదిలేసుకోవడానికి వెనుకాడడం లేదు. ప్రస్తుతం అమ్మాయిలు కూడా ఉద్యోగాలు చేస్తుండడంతో ఉన్నత ఉద్యోగులకు అందునా ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పటిలాగానే డిమాండ్ ఉంది.

**పెళ్లికి అమ్మాయిల అనుమతి**

రోజులు మారాయి. అమ్మాయి కుటుంబం బాగుంటే చాలు. ఆస్తిపాస్తులు ఇవ్వనవసరం లేదంటున్నారు. అమ్మాయికి నేను నచ్చానో లేదో ఒకసారి అడగండి అని అబ్బాయిలే అంటున్నారు. అవసరమైతే కట్నం లేకుండా చేసుకుంటామంటున్నారు. గతంలో వైద్య వృత్తి, ఫార్మసీ, డెంటల్, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, బిఎస్సీ అగ్రికల్చరల్, ఎంబీఏ, ఎంసీఏ, సీఏ, ఇంజినీరింగ్ వంటి కోర్సులను చదివే వారి సంఖ్య తక్కువగా ఉండేది. ఈ అర్హతలు చెబితే చాలు ఇట్టే పెళ్లయిపోయేది. కానీ ఇప్పుడా పప్పులు ఉడకడం లేదు.

**పెరిగిన వివాహం వయసు:**

ఒకప్పుడు అమ్మాయికి పెళ్లీడు రాగానే పెళ్లి చేసే వారు. ఇప్పుడు 25 ఏళ్ల వరకు వివాహ ప్రస్తావన ఎత్తడం లేదు. చదువుకున్న కుటుంబాల్లో ఇది ఎక్కువగా ఉంది. ఒకప్పుడు అబ్బాయిలు కూడా 20 ఏళ్లకు పెళ్లి చేసుకునే వారు. కానీ వారు కూడా 30 ఏళ్లు దాకా పెళ్లి మాట ఎత్తడం లేదు. ఆ తర్వాత అమ్మాయిలు దొరకడం కష్టమవుతోంది. గ్రామాల్లో కొన్ని కుటుంబాల్లో మాత్రమే సరైన వయసులో వివాహాలు జరుగుతున్నాయి. పట్టణాలు, చదువుకున్న కుటుంబాలలో మాత్రం అధిక శాతం వివాహాలు ఆలస్యంగా జరుగుతున్నట్లు మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు చెపుతున్నారు.

**అబ్బాయ్ లను ఎంచుకునే అవకాశం :**

అంతా 30 ఏళ్లు పైబడినవారే జాతకాల కోసం ముహుర్తాల కోసం వచ్చేవారు అధికంగా 30ఏళ్లు పైబడినవారే. చాలా మంది తల్లిదండ్రులు వారి అబ్బాయిలకు తగిన అమ్మాయిలు దొరకడం లేదని బాధ వ్యక్తం చేస్తున్నారు. అబ్బాయిలను ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు లభిస్తుండడం గమనిస్తున్నాం.

**- విళ్ల ఈశ్వరరావు సిద్ధాంతి**

**ఆలోచనలో మార్పు :**

యువత ఆలోచనలో మార్పు యువత ఆలోచన ధోరణిలో వచ్చిన మార్పే ఒక కారణమైతే, అమ్మాయిలు తక్కువగా ఉండడం మరో కారణం. పెళ్లి కోసం అమ్మాయిలను వెతుక్కోవడానికే సరిపోతుంది.

**- కే. గోపాల్ కృష్ణ శర్మ, పురోహితులు**

# అన్నా క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15..** కాకినాడ పట్టణం 40 వార్డు వివేకానంద పార్కు దగ్గరలో ఉన్న అన్నా క్యాంటీన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి భోజనం నాణ్యత, తాగు నీరు, పారిశుధ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో పేదలు, శ్రామికులకు ఇతర ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నిర్వహిస్తుందన్నారు. కాకినాడ పట్టణంలో 5 అన్న క్యాంటీన్ ఉన్నాయని, ఈ అన్నా క్యాంటీన్ల ద్వారా రోజు ఉదయం అల్పహారం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో అందిస్తున్న ఆహార పదార్థాలను సూచి శుభ్రతతో అందించాలన్నారు. అన్న క్యాంటీన్ చుట్టుపక్కల ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉంచడంతోపాటు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

# పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్ సెంటర్ ను సందర్శించిన ఎంపీపీ గొల్లపల్లి...



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 15..** ఏలేశ్వరం లో యు టీ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్ సెంటర్ ను బుధవారం ఎంపీపీ గొల్లపల్లి నర సింహమూర్తి సందర్శించారు. అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించే ఈ శిక్షణా తరగతులను విద్యార్థులు అందరూ శ్రద్ధ తో విని అవగాహన చేసుకుని పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ లో మంచి ర్యాంకు సాధించాలని తెలియజేస్తూ విద్యార్థులకు తగు సూచనలు చేశారు, సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘం గా యు టీ ఎఫ్ నిర్వహించే ఈ కార్యక్రమం చాలా అభినందనీయమని అన్నారు, ఇటువంటి కార్యక్రమాలకు నా వంతు సహాయ సహకారాలు కూడా ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు, అనంతరం యు టీ ఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీపీ సాలువ, పూలమాలతో సత్కరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు, యు టీ ఎఫ్ నాయకులు మతికాని రాంబాబు, ఎస్ గణపతిరావు, వి విశ్వనాథ్, శిష్టా మూర్తి, ఎస్ .రాజశేఖర్, పి .అప్పన్నబాబు, టీ శ్రీనివాసరావు, బి .పెంటారావు,పి . దొర, డి . నాగేంద్ర ప్రసాద్, కే వీర్రాజు పాల్గొనడం జరిగింది.

# భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద మహా గ్రంథం



**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 15..** నిడదవోలు పట్టణంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి మాజీ సభ్యుడు కె.ఎస్ లక్ష్మణ రావు రచించిన "భారత రాజ్యాంగం.. ముఖ్యాంశాలు రాజ్యాంగం పీఠిక పుస్తకాలను డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135వ. జయంతి సందర్భంగా కె. వి . పి. ఎస్ చర్చ్ పేట యూత్ పెద్దలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నిడదవోలు నియోజకవర్గం శాసన సభ్యుడు,రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. విద్యార్థులకు యువకులకు పెద్దలకు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద విశిష్టమైన మహా గ్రంథం అని అందరికి అర్థం అయ్యేలా జన విజ్ఞాన వేదిక వారు ప్రచురించటం అభినందనీయం అని అందరూ చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు దిద్దే దయామణి, జె.వి. వి నాయకులు వై. పైడియ్య, గండి శ్రీనివాసరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంటింజెంట్ కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

## - మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు విజయవంతం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 15 ..** కంజెంటెంట్ వర్కర్ల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు విజయవంతం గా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ శిబిరానికి ఆర్ పి ఐ పార్టీ నాయకులు, సీనియర్ అంబేద్కరిస్ట్ అయితా బత్తుల రామేశ్వరరావు గారు ఈ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 21 నెలల నుండి వేతనాలు ఇవ్వకుండా కంటిన్జెంట్ వర్కర్ల పట్ల అధికారుల మొండి వైఖరి తగదన్నారు క్రింది స్థాయి వర్కర్లు ఆర్థిక ఇబ్బందులకు గురై కుటుంబాలను పోషించుకోలేక మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత నిరుపేదలైన ఈ క్రింది స్థాయి వర్కర్లకు తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మాకు బకాయి వేతనాలు ఇవ్వండి మహాప్రభువు అని ఆఫీసుల చుట్టూ తిరుగుతా ఉంటే రేపు చేస్తాము, ఎల్లుండి చేస్తాము అని కాలయాపన చేయడం దారుణం అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేష బాబ్జి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో అవినీతి రాజ్యమేలు తుందన్నారు. వర్కర్ల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి లేకపోతే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఈ శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ నరసింహ నాయక్ వచ్చి త్వరలోనే మీ సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు తదుపరి ఈ దీక్షలను సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ విరమింప చేశారు. ఈ శిబిరానికి యునైటెడ్ ఎస్సీ ఎస్టీ ఫారం నాయకులు భయ్యా కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, కాకినాడ రూరల్ మండలం సిఐటియు కన్వీనర్ తొట్టెంపూడి రాజా తదితరులు విచ్చేసి మద్దతు తెలియజేశారు.ఈ రిలే నిరాహార దీక్ష సేరం దుర్గ, అంబటి బాబులు, ఎర్రం శెట్టి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.